
## గ్రూప్3 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ హనుమంతరావు


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 14, నవంబర్ 2024 16 పేజీలు


2 లో..




అందని ద్రాక్షలా మారుతున్న ఆరోగ్య సేవలు

దొడ్డిదారిన డిప్యూటేషన్‌లు

నోరు మెదపని ఉన్నతాధికారులు

గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

# కీలక పోస్టులన్నీ ఖాళీలే...




భువనగిరి, ప్రభాతవార్త : జిల్లా వైద్యఆరోగ్యశాఖలో కీలక పోస్టులన్ని ఖాళీలుగానే మిగిలాయి. మారుమూల గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్కరంగా వైద్యఆరోగ్య శాఖను ప్రక్షాళన చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాకే మారుమూల ప్రాంతం అయిన గుండాల, అడ్డగూడూరు మండల ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలందించేందుకు పక్కా ప్రణాళికతో అడుగులు వేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారిస్తుంటే జిల్లా వైద్యఆరోగ్యశాఖలోని కొంత మంది అధికారులు అక్రమ డిప్యూటేషన్‌లకు తెర లేపుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.



## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం అంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త :

ధాన్యం సేకరణ పై బుధవారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిల్లర్లు ప్రతిరోజు మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కొనుగోలు చేయాలని, మిల్లర్లకు ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు ఇస్తామని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా పూర్తిగా సహాయ సహకారాలు అందించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేవలం 10 శాతం బ్యాంకు గ్యారెంటితో ప్రభుత్వం ధాన్యాన్ని మీల్లులకు కేటాయిస్తున్నదని, అంతేకాక మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అన్ని రకాల సహాయ, సహకారాలను మిల్లర్లకు అందిస్తున్నదని, అందువల్ల ప్రభుత్వం ఇస్తున్న చయూతను దృష్టిలో ఉంచుకొని, మిల్లర్లు ముందుకు వచ్చి రైతులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. 2లో...

ఐదు డిసిఎంల పట్టివేత.. 300ల గోవులను సురక్షితంగా గోశాలకు తరలించిన పోలీసులు

మాడ్గులపల్లి వద్ద రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

2 లో..





## గోవుల అక్రమ రవాణాపై.. టాస్క్‌ఫోర్స్ అకస్మిక దాడి

మిర్యాలగూడ, ప్రభాతవార్త : గోవులను అక్రమంగా వధశాలకు తరలిస్తున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల ఐదు డిసిఎంలను అదుపులోకి తీసుకొని సుమారు 300 గోవులను రక్షించి సురక్షితంగా గోశాలకు తరలించారు.



## సన్నాలకు దక్కని మద్దతు ధర

ప్రభాతవార్త, సూర్యాపేట : ఆరుగాలం కష్టించి వరి పంట పండించిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రధానంగా సన్నాలు పెద్ద మొత్తంలో ఈ వానాకాలంలో రైతులు సాగు చేశారు. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించడంతో ఎక్కువ శాతం ఎకరాల్లో వరి సాగు చేయగా తీరా ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో ప్రతిఫలం దక్కకపోవడంతో మిల్లులను ఆశ్రయించక తప్పటం లేదు.

2 లో..

17 తేమ నిబంధనతో ఇక్కట్లు

మిల్లులకు సన్నాలు తరలిస్తున్న రైతులు

మద్దతు ధర లభించక ఆందోళన

నష్టపోతున్న అన్నదాత

# కీలక పోస్టులన్నీ ఖాళీలే ...

మొదటి పేజీ తరువాయి

జిల్లాకు సుదూర ప్రాంతమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే కొంతమంది సిబ్బంది దొడ్డిదారిన రాజధానికి సమీపంలోని వైద్యఆరోగ్య కేంద్రాలకు డిప్యూటేషన్‌లపై బదిలీ చేయించుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... గతంలో గుండాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్యసేవలు అందుతుండగా, గత దశాబ్ధకాలం క్రితం అటువంటి సేవలకు చాప చుట్టడంతో అక్కడి ప్రజానీకం మెరుగైన వైద్యసేవలు పొందాలంటే 60 కిలోమీటర్లు సాహసం చేయాల్సిందే. అత్యవసర సమయంలో అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని హైద్రాబాద్, వరంగల్, జనగామ, భువనగిరి, నార్కట్‌పల్లి వంటి పట్టణాలకు వెళ్ళి వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొన్నా పట్టించుకునే నాదుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 పీహెచ్‌సీలు, 166 పల్లెదవాఖానాలు, 81 ఉప కేంద్రాలు, 24 గంటల వైద్యసేవలు అందించే 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఆరోగ్య కేంద్రాలకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి సిబ్బంది కొరతతో ఆశించిన లక్ష్యం నెరవేరకుండా పల్లె ప్రజానీకానికి వైద్యఆరోగ్య శాఖ సేవలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. కాగా 2023 సెప్టెంబర్‌లో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యఆరోగ్యశాఖలో టీ -హబ్‌ను ఏర్పాటు చేసి 112 రకాల జబ్బుల నిర్ధారణకు శ్రీకారం చుట్టింది. ఇంతటి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ టీ-హబ్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో సైతం సిబ్బంది కొరత వెంటాడుతూనే ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వైద్యఆరోగ్యశాఖలో కీలకమైన సుమారుగా 225 పోస్టులు ఖాళీగా ఉండడంతో పల్లె ప్రజానీకానికి వైద్య సేవలు ఆశించిన స్థాయిలో అందలేకపోతున్నాయి. గత 40 యేండ్ల క్రితం ఏర్పడ్డ మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెరగక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరిమితం అవ్వడంతో మోత్కూరు మండల ప్రజానీకం సైతం పడరాని పాట్లు పడుతున్నారు. ఇదిలా ఉండగా ... వేములకొండ, భువనగిరి, సారాజీపేట, వర్కట్‌పల్లి, యాదగిరిగుట్ట, బొల్లెపల్లి, ఆత్మకూరు, మోటకొండూర్, రాజాపేట, బొమ్మలరామారం, అడ్డగూడూరు, కొండమడుగు, మోత్కూరు, గుండాల, రామన్నపేట, మునిపంపుల ఆరోగ్య కేంద్రాల్లో కొంతమంది సిబ్బంది ఇతర ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తమ పలుకుబడిని ఉపయోగించి దొడ్డి దారిన డిప్యూటేషన్‌లపై విధులు నిర్వహిస్తున్న ఆరోపణలు లేకపోలేదు. అసలే సిబ్బంది కొరతతో వెంటాడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే కొంతమంది సిబ్బంది అక్రమ డిప్యూటేషన్‌లపై యేండ్ల తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి జిల్లాలో 2,33,177 మంది ఆయుష్మాన్ కార్డులు పొంది మెరుగైన




వైద్య సేవలు పొందడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైపు అడుగులు వేస్తుంటే సిబ్బంది కొరతతో ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆయా మండలాల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సుమారుగా 225 పోస్టులు ఖాళీగా ఉంటే 18 మంది సిబ్బదిని ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో 36 మంది మెడికల్ ఆఫీసర్లు ఉండాల్సి ఉండగా, 32 మంది విధులను నిర్వహిస్తున్నారు. రామన్నపేట, రారాజుపేట, వేములకొండ, రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో 16 పీహెచ్‌వో పోస్టులు ఉండాల్సి ఉండగా 12 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండగా వెలువర్తి, సంస్థాన్‌నారాయణపురం, రాజాపేట, చౌటుప్పల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కేంద్రాలకు, రాజధానికి సమీపంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేసి మారుమూల ప్రాంతాలలో మెరుగైన సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేసేలా స్థానిక ప్రజాప్రతినిదులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.










# సన్నాలకు దక్కని మద్దతు ధర

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. మద్దతు ధరకు మిల్లర్లు మంగళం పాడుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 17 తేమ నిబంధన రైతులను వెంటాడుతుంది. ప్రభుత్వము ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ ఉంటేనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిబంధన విధించడంతో రైతులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ధాన్యాన్ని ఆరబెట్టడం రైతులకు ఇబ్బందిగా మారుతుంది. ఈ క్రమంలో మిల్లర్లు చెప్పిన రేటుకే విక్రయించి రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం 33 రకాల విత్తనాలను ప్రభుత్వము విడుదల చేయగా ఏ ఒక్కటి కూడా మిల్లర్లు కొనుగోలు చేయడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కువ శాతం సన్నాల రకాలు ప్రైవేటు కంపెనీల వే. ప్రస్తుతము ఈ ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరిశోధన కేంద్రాల నుంచి వెలువడిన సన్న రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. రైతులు పండించిన సన్న రకాలలో ఐకెపి లలో అమ్ముకునే రకాలు కేవలం ప్రభుత్వ సంస్థల పరిశోధనా స్థానాల్లో నీవే అన్నమాట. ప్రైవేటువి కొనుగోలు చేయడం లేదు. సూర్యాపేట జిల్లాలో ఈ వానాకాలంలో సన్నాలు 3,41,650 ఎకరాలలో సాగు చేశారు.8, 19,960 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. నల్లగొండ జిల్లాలో 2,42,490 ఎకరాలలో సన్నాలు సాగు చేశారు.5, 81,975 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 97,028 ఎకరాల్లో సన్నాలు సాగు చేయగా 1,74,650 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట, నకిరేకల్, తుంగతుర్తి తదితర ప్రాంతాల నుంచి ప్రైవేట్ రకాలన్నీ మిల్లులకు రావడంతో ట్రాక్టర్లు క్యూ కడుతున్నాయి. పెద్ద సంఖ్యలో మిల్లులకు ట్రాక్టర్లు వస్తుండడంతో ధర కూడా తగ్గిస్తున్నారు. గత వానాకాలంలో 3,150 రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన మిల్లర్లు ప్రస్తుతము 2,400 రూపాయలకు ధర తగ్గించారు. రోజురోజుకు మిల్లులకు ధాన్యం రాక పెరగడంతో ధర మరింత తగ్గిస్తున్నారు. తేమ శాతము తక్కువగా ఉంటే మరింత తగ్గిస్తున్నారు. దీంతో రైతులు ఆందోళన సైతం సిద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో సన్నాళ్ల కొనుగోలుకు 80 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 17 శాతం తేమ నిబంధనతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకోవడం లేదు. మిల్లులకుధాన్యాన్ని తరలిస్తున్నారు. క్వింటాకు 2,150 రూపాయల నుండి 2,400 రూపాయలకు మించి చెల్లించడం లేదు. తేమశాతం తక్కువగా ఉంటే మరింత తగ్గిస్తున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ నేపథ్యంలో రైతులు తప్పని పరిస్థితుల్లో ఆదివారము మిర్యాలగూడలో మిల్లులు ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. ఎంతో ఆశతో బోనస్ 500 రూపాయలు వస్తుందని రైతులు సన్నాలు సాగు చేయగా ప్రయోజనం లేకుండా పోతుంది. తేమ శాతం రైతులను వెంటాడుతుంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమశాతము సరిపడ లేకపోవడంతో బోనస్ రాకపోగా ప్రభుత్వము ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో సన్నాలు సైతం కొనుగోలు చేయకపోవడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు.

## గోవుల అక్రమ రవాణాపై.. టాస్క్‌ఫోర్స్ అకస్మిక దాడి

మొదటి పేజీ తరువాయి

మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి కె.రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. అంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని హనుమాన్ జంక్షన్ నుండి ఐదు డిసిఎంలలో 299 గోవులను అక్రమార్కులు ఐదు డిసిఎంలలో హైద్రాబాద్‌కు తరలించకపోతున్నారు. వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సిబ్బంది కళ్లు గప్పి తెలంగాణలోకి ప్రవేశించారన్న పక్కా సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు జిల్లా ఎస్పి అదేశాలతో టాస్క్‌ఫోర్స్ బృందం, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఒక వాహనాన్ని, ఈదులగూడ వద్ద రెండు వాహనాలను,మాడ్గులపల్లి వద్ద రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అందులో తరలిస్తున్న పశువులను సురక్షితంగా ధర్మపురం, యాదగిరిగుట్టు, శంషాబాద్, మాడ్గులపల్లి ప్రాంతాల్లోని రిజిస్టర్ గోశాలకు తరలించినట్లు డిఎస్పి తెలిపారు. ఈ దందాకు సంబంధించి డ్రైవర్, యాజమానులువన్‌టౌన్ పరిధిలో భూక్య లింగ, ఎండి జాఫర్, మాడ్గులపల్లి వద్ద రమావత్ మోహన్, నేనావత్ రఘు, నేనావత్ శ్రీనునాయక్, వట్టే రఘు,రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జుబేర్, జుక్రింద, ఎండి అక్బర్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుల కోసం లోతుగా విచారణ జరుపుతున్నామని తెలిపారు.

### గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు:

మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ రవాణాకు సహకరించే వాహన యాజమానులపై కూడా చర్యలు తప్పవని, ఇలాంటి దందాలకు వాళ్లు సహకరించకుండా దూరంగా ఉండాలన్నారు. అక్రమ రవాణాపై గట్టిగా ఏర్పాటు చేయాలి. గోవుల అక్రమ రవాణా డిసిఎంలను పట్టుకున్నట్లు సమాచారం అందుకున్న బిజెపి నాయకులు పలువురు మాట్లాడుతూ ఎన్ని చట్టాలు చేసిన కొందరు పోలీసుల కళ్లు కప్పి దందాను కొనసాగిస్తున్నారని, పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఒకేసారి ఐదు డిసిఎంలను పట్టుకున్న పోలీసులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి,బంటు సైదులు, మదన్‌మోహన్, ఎడ్ల రమేష్, మామిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం అంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

మొదటి పేజీ తరువాయి

ముందుగా మంత్రి అధికారులతో సమీక్షిస్తూ మిల్లుల వద్ద ధాన్యం ఎక్కువ రోజులు ఉండడానికి గల కారణాలు, వివరాలను తెలుసుకున్నారు. రైతులు అమ్మిన ధాన్యం డేటా ఎంట్రీ ఆలస్యం అవుతుందని తెలుసుకొని ఎప్పటికప్పుడే డేటాఎంటర్ చేయాలని, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం గురువారం మధ్యాహ్నం లోగా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు సైతం వెంటనే చేయాలని అన్నారు. అవసరమైతే కార్యాలయ పనివేళల తర్వాత సిబ్బంది పనిచేసి డేటా ఎంట్రీ, చెల్లింపులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మిర్యాలగూడ డివిజన్లో ఎక్కువగా ధాన్యం వస్తున్నందున అక్కడ వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.ఇందుకు రైస్ మిల్లర్లు అంగీకరిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులు ఇబ్బంది పడకుండా మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలని ,మిల్లర్లు పూర్తిస్థాయి సామర్థంతో మిల్లులను నడపడమే కాకుండా, ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో ఈ వానకాలం ధాన్యం సేకరణలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ,చెల్లింపులు, తదితర వివరాలను తెలియజేశారు . ఇప్పటివరకు 160 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ,4048 మంది రైతులకు 52 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశామని, మరో 50 కోట్ల రూపాయలు రెండు రోజుల్లో చెల్లించనున్నామని తెలిపారు. వచ్చేవారం ఇంకా ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ,ఐకెపి, పిఎసిఎస్ తదితర సంస్థలు పూర్తిస్థాయిలో సంసిద్ధం కావాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాల ఏజెన్సీలు ప్రతిరోజు నాణ్యత ప్రమాణాలు వచ్చేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధిక సామర్థం ఉన్న మిల్లులు ఉన్నాయని, అయితే రోడ్లపై ధాన్యం లారీలు ట్రాక్టర్లు ఆగకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైస్ మిల్లులదేనని అన్నారు. జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితి తీసుకురావద్దని మిల్లర్లతో కోరారు. ధాన్యం సేకరణలో దళారులు ప్రవేశించకూడదని, ఈ విషయంలో మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు తాము 2,83,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రోజుకు 30000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటున్నామని, వర్షం ఎక్కువగా ఉన్నందున తేమశాతం ఎక్కువగా వస్తున్నదని, మిల్లుల కెపాసిటి ఉన్నంతవరకు నూటికి నూరు శాతం సామర్థంతో కొంటున్నామని, అయితే మిల్లుల వద్ద ఎక్కువ ధాన్యం నిలిచిపోకుండా వారానికి ఒకరోజు లేదా రెండు రోజులు హార్వెస్టింగ్ హాలిడే ఇవ్వాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# దొంగతనం కేసులో నిందితులు అరెస్టు

.... సుమారుగా ఆరు లక్షల సొమ్ము రికవరీ,
ఒక కారు, రెండు సెల్ ఫోన్ లు పోలీసులు స్వాధీనం
సీఐ,ఎస్ఐ లను అభినందించిన దేవరకొండ డిఎస్పి గిరిబాబు



**పెద్ద అడిశర్లపల్లి 13నవంబర్,ప్రభాతవార్త:** పిఏపల్లి, కొండమల్లేపల్లి మండలాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను గుడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, బుధవారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో దేవరకొండ డిఎస్పి వెల్లడించిన వివరాల ప్రకారం దొంగతనం కేసులోఅరెస్టైయిన నేరస్థులు పిఏపల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెంది న1) తంగిల గంగాధర చారి అలియాస్ చారి తండ్రి బ్రహ్మాచారి వయస్సు 30 సంవత్సరాలు నివాస అంగడిపేట 2) మోటమర్రి ఆంజనేయులు తండ్రి మల్లయ్య వయస్సు 20 సంవత్సరాలు నివాసం అంగడిపేట గ్రామానికి చెందిన ఇద్దరు సంవత్సర క్రితం పీఏ పల్లి గ్రామంలోని వంగాల లక్ష్మారెడ్డి ఇంటిలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉంచిన ఐదు తులాల బంగారం, ఐదు లక్షల రూపాయలు అపహరించారని బాధితుడు ఫిర్యాదు మేరకు గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది. అట్టి కేసు విచారణ అధికారిగా వచ్చినటు వంటి కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, గుడిపల్లి ఎస్ఐ నరసింహులు ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం పై నేరస్తుల గురించి గాలింపు జరుగుతున్న క్రమంలో బుధవారం రోజు ఉదయం అంగడిపేటకు ఎర్టిగా కారులో వస్తున్నారు అన్న సమాచారంతో వెతుకుతుండగా అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఎర్టిగా కారు నెంబర్ గిళీ 19 తీ 2626 గలదాన్ని ఆపి అందులో ఉన్న ఇద్దరు నేరస్తులను విచారించగా వారు పీఏ పల్లి లో చేసిన నేరంతో పాటు వారం రోజుల క్రితం అంగడిపేట లోని రాజు ఇంటిలో 92,000 రూపాయలు, కొండమల్లేపల్లి మండలంలో ఒక ఎలక్ట్రికల్ షాపులో దొంగిలించిన మోటార్ల దొంగతనాలను ఒప్పుకున్నారు, జల్సా లకి అలవాటు పడి కష్టపడకుండా డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో దొంగతనాలు చేస్తున్నట్టు ఒప్పుకున్నారు వారి దగ్గర నుంచి పీఏ పల్లి దొంగతనంలో చంద్ర హారాన్ని, అంగడిపేట దొంగతనంలో 45 వేలు రూపాయలు,కొండమల్లేపల్లి మండలం దొంగతనం లో చేసిన కూలర్ మోటర్లు, వడ్రంగి సామాగ్రిని ఇట్టి దొంగతనానికి ఉపయోగించిన ఎర్టిగా కారును, రెండు సెల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందని డిఎస్పి వెల్లడించారు, వారి వద్ద నుంచి మొత్తం రికవరీ చేసిన సొత్తు ఆరు లక్షల విలువ కలిగి ఉంటుందని తెలిపారు,ఇట్టి దొంగతనాలను ఛేదించడంలో పనిచేసినా కొండమల్లేపల్లి సిఐ, ధనుంజయ గౌడ్ , గుడిపల్లి ఎస్ఐ నరసింహులు ,శ్రీధర్ రెడ్డి ,హేమ నాయక్ భాస్కర్ గురువారెడ్డి హట్టినాయక్ లింగయ్య రవి లను దేవరకొండ డిఎస్పి అభినందించినారు

# మధ్యాహ్న భోజనం రేటును పెంచాలని డిప్యూటి తహసీల్దార్‌కు వినతి

***తిరుమలగిరి(సాగర్),13నవంబర్,ప్రభాతవార్త:***




ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ్జమధ్యాహ్న భోజనం రేటును పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ,అనంతరం డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్‌ల్లో చదివే విద్యార్థులకు మస్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకపోవడం ధారుణమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖైదీలకు 87 రూపాయలతో మూడు పూటలా భోజనం అందిస్తుందనీ కానీ దేశ భవిష్యత్తులో ఉపయోగ పడే విద్యార్థులకు 10 రూపాయలలోపు మధ్యాహ్న భోజనం అందించడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులపై దృష్టి సారించి మెనూ రేటు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాయ్స్‌కి బాత్రూంలులేవని,, ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రంగ,శివ,నవీన్,నాగు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

***నిడమానూరు నవంబర్ 13ప్రభాత వార్త***



రాజన్నగూడెం గ్రామంలో ప్రాథమిక సహకార వేని గండ్ల సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ ఎం. సి. కోటి రెడ్డి కలిసి ప్రారంభిచారు. ఎమ్మెల్యే మాట్లాడు తు ప్రభుత్వం నిర్ణహిచిన దరకుకొనుగోలు చేయాలన్నారు. ఎం ఎమ్మెల్సీ మాట్లాడు తు దళారుల నుండి మోస పోవద్దని రైతలను కోరారు మిల్లర్లు ప్రభుత్వం నిర్ణహిచిన దరకు కొనాలన్మారు అనంతరం పి ఎ సి స్ అధికారులు ఎమ్మెల్యే, కు ఎమ్మెల్సీ కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లోమార్కెట్ చైర్మన్ అంకతి సత్యం రామారావు, అంకతి వెంకటరమణ, డేవిడ్ శేఖర్ నాగి రెడ్డి, శివ మారయ్య కొండ శ్రీనివాస్ రెడ్డి, ముని కృష్ణ య్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లు తయారీలో వాడే టువంటి మత్తు పదార్థాలను పట్టుకున్న ఎక్సైజ్ శాఖ

***నకిరేకల్ ప్రభాతవార్త 13 నవంబర్***

నల్గొండ జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సంతోష్ గారు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు నకిరేకల్ పట్టణంలో కల్లు తయారీలో వాడేటటువంటి మత్తు పదార్థం అయిన క్లోరల్ హైడ్రేట్(గుల్లో ఫామ్) సరఫరా జరుగుతున్నదనే సమాచారంతో సీఐ శ్రీనివాస్ నాయకత్వంలోఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు నిర్వహించగా ఒక పల్సర్ బైక్ పై 30 కిలోల క్లోరల్ హైడ్రేట్ తో నరేష్ మరియు వెంకటేష్ అనే వ్యక్తులు పట్టుబడినారు. తదుపరి వారిని విచారించగా గుడివాడలోని గోపి అనే వ్యక్తి సరఫరా చేసినట్లు తెలపగా గోపిని కూడా ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. పల్సర్ బైక్ తోపాటు మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులను ఆధీనంలో తీసుకొని కేసు నమోదు చేసి నకిరేకల్ స్టేషన్ కు అప్పగించినారు. కల్లులో కలిపే ఎలాంటి మత్తు పదార్దాలకు సంబందించిన సమాచారం ప్రజల వద్ద ఉంటే డిపార్ట్మెంట్ వారికీ ఇచ్చి సహకరించాలని నకిరేకల్ ది । మల్లయ్య తెలిపారు ఇట్టి దాడుల్లో ఎస్సై మల్లేష్ మరియు సిబ్బంది స్వామి,శ్రీను, శేఖర్ రెడ్డి , నాగరాజు ,అనిల్ ,హరీష్ మహేష్ ప్రశాంత్ లు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# రూ.14.50 లక్షల నగదు చోరీ

బ్యాంక్ నుంచి డ్రా చేసి తీసుకు వస్తుండగా చోరీ చేసిన దుండగులు

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంక్ నుంచి రూ.14.50 లక్షలు నగదు డ్రా చేసి రైస్ మిల్లుకు తీసుకు వస్తుండగా మార్గమధ్యలో ఇందిరా చౌక్ సమీపంలోబైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నగదు బ్యాగ్‌ను తస్కరించిన సంఘటన బుధవారం మధ్యాహ ్నం చోటు చేసుకుంది. బాధిత గుమస్తా పోలిశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ ంలోని యాదగిరి లక్ష్మినరసింహా రైస్ మిల్లులో గుమస్తాగా పని చేస్తున్నాడు. ధాన్యం కొనుగోలు జరుగుతుండటంతో మిల్లు అకౌంట్‌లో ఉన్న నగదును రైతులకు ఇచ్చేందుకు రూ.14.50 లక్షలు డ్రా చేసి బైక్‌పై వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు వెంబడించి బైక్ మీద ఉన్న బా ్యగును ఎత్తుకొని బైక్‌పై వేగంగా వెళ్లిపోయారని తెలిపారు. డబ్బు దొంగిలించిన విషయాన్ని మిల్లు యజమానుల సూచనల మేరకు 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించానని తెలిపారు. ఈవిషయంలో పోలీసులు స్పందించి దొంగతనం జరిగిన ప్రధాన రహదారి సిసి కెమెరాలను పరిశీలించడంతోపాటు ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలో ఉన్న కెమెరాలను పరిశీలించి నిందితుల కోసం గాలిస్తున్నట్లు సిఐ జి.చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్యలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మొటార్ సైకిలిస్టు దుర్మరణం

***చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త***




చౌటుప్పల్ మండలం దండుమల్కా పురం గ్రామ శివారులో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై గల మైసమ్మ ఆలయ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపురం మెట్టు మండలం, తట్టెన్నారం పెద్ద అంబర్‌పేటకు చెందిన బర్రె అభిలాష్ కుమార్(24) తన స్నేహితుడైన అదే గ్రామానికి చెందిన షేక్ రుమాన్‌తో కలిసి రుమాన్‌కు చెందిన మోటార్ సైకిల్ టిఎస్07 జెఎ 7053పై చౌటుప్పల్ వైపు వస్తున్నారు. అభిలాష్ కుమార్ డ్రైవ్ చేస్తు మల్కాపురం గ్రామ శివారులోని మైసమ్మ ఆలయం సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనాన్ని కుడి వైపు నుంచి ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో మోటార్ సైకిల్ ఎడమవైపు హైండిల్ గుర్తు తెలియని వాహనానికి తగిలి కంద పడి డివైడర్‌కు ఢీ కున్నాడు. ఈ ప్రమాదంలో అభిలాష్‌కుమార్ తలకు, ఇతర భాగాలకు తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. వెనుకాల కూర్చున్న షేక్ రుమాన్‌కు స ్వల్ప గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని మర్చ్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# చౌటుప్పల్‌లో పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత

***చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త***



చౌటుప్పల్ మీదుగా డిసిఎం వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం బుధవారం పట్టుడింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్టీసి బస్టాండ్ ముందు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో టిఎస్ 07 యుఎన్ 0204 నంబర్ గల డిసిఎంలో సుమారు 70 పశువులను కర్నాటక రాష్ట్రానికి చెందిన ఎండి.ఖాజా, హరిహర హోరియాన్‌లను అదుపులోకి తీసుకుని వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మద కుమార్ తెలిపారు. పట్టుబడిన పశువులను గోశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

డిఆర్డిఓ

*కోదాడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం, అమీనాబాద్, అనంతగిరి, శాంతినగర్ గ్రామాలలోని ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా డిఆర్డిఓ అప్పారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏ విధంగా నడుస్తున్నాయోసంబంధిత ఏఈఓ ల నుండి సమాచారాన్ని సేకరించారు .ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను ఆయన ఆదేశించారు. రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను



సద్వినియోగం చేసుకోని, సరైన మద్దతు ధర పొందాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఆయన వెంట ఆర్టీవో సూర్యనారాయణ, తాహశిల్దర్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మా, ఏపీఎమ్ లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, సీసీలు లక్ష్మి, యేసు, ఐకెపి నిర్వాహకులు, పాల్గొన్నారు

## న్యాయవాదుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

*కోదాడ , నవంబర్ 13, ప్రభాతవార్త:*



దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి డిమాండ్ చేశారు. హైదారాబాద్ లో అడ్వకేట్ పై కత్తులతో దాడి చేసిన సంఘటనకు నిరసనగా బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నా, ప్రభుత్వాలు మాత్రం వారి రక్షణకు చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టం రూపొందించి, దానిని అమలు చేయాలని, దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోడూరు వెంకటేశ్వర రావు, హేమలత, దొడ్డ శ్రీధర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

*కోదాడ , నవంబర్ 13, ప్రభాతవార్త:*




విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో నేర ప్రవృత్తిని నివారించేందుకు కృషి చేయాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక చట్టం, విద్యా హక్కు చట్టం, యితర చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చట్టాలు, న్యాయ సూత్రాల తెలుసుకొని భవిష్యత్తు లో మంచి పౌరులుగా తయారుకావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు దుర్వసనాల బారిన పడకుండా చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఎం ఈ వో సలీం షరీఫ్, న్యాయవాదులు మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, తాటి మురళీ, హేమలత, బండి వీరభద్రమ్, ఆవుల మల్లికార్జున రావు, సుల్తాన్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు మార్కండేయ, బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు

*నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త.*



విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగినప్పుడే గుర్తింపు లభిస్తుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ అధికారి ఎస్. విద్యా రాణి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా బుధవారం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడలను జోనల్, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. నాలుగు రోజులపాటు ఆహ్లాదకర వాతావరణంలో క్రీడలను నిర్వహిస్తుండడంతో విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు. గెలుపు ఓటమి సహజమని, క్రీడల్లో పాల్గొనటం ప్రధానమన్నారు. ఎంతోమంది పీఈటీలు విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇస్తూ క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానన్నారు. వారు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాల నుండి 9 పాఠశాలల విద్యార్థులు 765 మంది వివిధ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవటం అభినందనీయమన్నారు. విద్యార్థు లకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఫైర్ క్యాంప్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, డిసిఓ విద్యాసాగర్, ప్రిన్సిపల్స్ పద్మ, ఝాన్సీ, వెంకటేశ్వర్లు, ఎన్ వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అలంకారప్రాయంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**మునగాల నవంబర్ 12 ప్రభాతవార్త** ఎంతో గొప్పగా ప్రచారం చేసు కుంటున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూడా పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసింది లేదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు, రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి దంపతుల నియోజకవర్గాలైన హుజూర్ నగర్ కోదాడ పరిధిలో నేటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక్క బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేసి తరలించలేదని వారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి మాటలు కోటలు దాటుతున్న చేతలు మాత్రం తమ నియోజకవర్గాల గడప కూడా దాటడం లేదని, ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా రైతు పండించిన పంటకు మద్దతు ధర మరియు సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న మాట ప్రచార ఆర్భాటం తప్ప ఎక్కడ కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క రైతుకు నేటికీ 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని వారు అన్నారు, రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఏకకాలంలో వారి బ్యాంకు ఎకౌంట్లో నందు జమ చేయాల్సి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడితో మాట తప్పి, కొనుగోలు చేసిన వడ్లకు మద్దతు ధర మాత్రమే ప్రస్తుతం రైతు ఎకౌంట్లో వేస్తామని, బోనస్ సన్నాలకు ప్రతి బస్తాకు 500 రూపాయలను తర్వాత వేస్తామని మాట్లాడటంలోనే మతలబు ఉన్నదని వారన్నారు,




## క్షయ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదు

*నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త.*



నడిగూడెం మండలం కరివిరాల గ్రామం లో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధా రించేందుకు తిదినీ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీబీ నోడల్ పర్సన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ క్షయ వ్యాధి ఉన్నట్లయితే భయపడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, పూర్తి కాలం మందులు వాడితే క్షయ వ్యాధి 100 నయమవుతుందని, చికిత్స తీసుకున్నన్ని నెలలు, నెలకు 500 రూపాయలు పౌష్టికాహారం కోసం వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ అవుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మహేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఎ. యన్.ఎం గీత, ఆశాలు రమణ కుమారి, శుక్లావతి, ఉమ పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రాజెక్టు అమలు చేయాలని వినతి

*నడిగూడెం, నవంబర్ 13, ప్రభాతవార్త.*



తెలంగాణా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహించాలని నడిగూడెంకు వ్యయసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ కమీషనర్ డాక్టర్ బి. గోపి కి పోస్టల్ శాఖ ద్వారా లేఖ రాశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాప్తంగా తొలి విడతగా 100 కోట్ల రూపాయలతో ప్రత్యేక బడ్జెట్ తో 4000 గ్రామాలలో ప్రత్యేక సిబ్బందిని నియమించి వారి ద్వారా రైతులకు శిక్షణలు ఇచ్చి చైతన్యం చేయాలని, అలాగే శిక్షణ తీసుకున్న రైతులకు ద్రావణాల తయారీకి, సహజ సిద్ద ఎరువులు తయారు చేసుకునేందుకు కొంత పెట్టుబడి రైతులకు ఆర్థిక సాయం ఇవ్వాలని, అలాగే చిన్న చిన్న వ్యవసాయ పరికరాలు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు మంజూరు చేయాలని లేఖలో పేర్కొన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే, నేల సారం ఆరోగ్యంగా ఉండాలంటే రాష్ట్రంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకువాలని లేఖలో కోరారు.

## మాకు జీతాలిప్పించండి సారు

*మాడుగులపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త :*



మండలంలోని కల్వలపాలెం గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది, మల్టీ పర్పస్ వర్కర్లు, ముగ్గురు పనిచేస్తుండగా వారికి గత ఏడు నెలలుగా జీతాలు రాక కుటుంబ గడవడం భారంగా ఉందని వేరే పనికి పోవడం కుదరదు కనుక మాకు రావాల్సిన ఏడు నెలల జీతాలను మాకు ఇప్పించి ఆదుకోవాలని గతంలో మాడుగులపల్లి,(ఎంపిడివో) జీతాలు ఇప్పించాలని వినతిపత్రం కూడా అందచేశామని, ఇకనైనా మాకు రావాల్సిన జీతాలను ఇప్పించేదుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన కల్వలపాలెం గ్రామ పంచాయతీ సిబ్బంది, చిట్యాల లింగయ్య, చిట్యాల దాసు, నర్సయ్య అధికారులను కోరడం జరిగిందన్నారు.

# సర్వేను సక్రమంగా నిర్వహించాలి - ఆర్‌డిఓ

*నార్కట్‌పల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక కుట గణనను సక్రమంగా నిర్వహించాలని, అన్ని రకాల విషయాలను అడిగి తెలుసుకుని తప్పులు లేకుండా క్షుణ్ణంగా వివరాలను పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు, వారి నుండి పూర్తి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూపర్‌వైజర్లకు సూచించారు నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి.బుధవారం మండల తహశిల్దార్ కార్యాలయంలో నార్కట్‌పల్లిలో సమగ్ర కుటుంబ ఇంటింటి నర్వే కాక్రమాన్ని సూపర్‌వైజర్ల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సూపరవైజర్లకు పతు సలహాలు సూచనలు చేయడంతో పాటు ఎన్యూమరేటర్లు ఎటువంటి తప్పులు చేయకుండా చూడాలని వారికి తగిన సలహాలు సూచనలను అందించాలని సూచించారు.కార్యక్రమంలో తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్ రావు, ఎంపిడిఓ కె.ఉమేష్, నాయబ్ తహశిల్దార్ రామకృష్ణ, ఎంఈఓ నర్సింహ్మా, ఎంపిఎస్ఓ మల్లికార్జున్, ఆర్ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల తండాలో భూసర్వేను పరిశీలించిన ...సర్వే ఇన్స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

*తిరుమలగిరి(సాగర్),13నవంబర్,ప్రభాతవార్త:*



ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాల తండా రియాబిటేషన్ పునరావాస కేంద్రం సర్వే నెంబర్ 255/1/27 లో జరుగుతున్న సర్వే పనులను బుధవారం సర్వే ఇన్స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్తు కబ్జాలో ఉండి అర్హులైన ప్రతి ఒక్క రైతులు సర్వే చేయించుకుని పట్టా పొందాలని అన్నారు.వారి వెంట సర్వేయర్ పోకల విజయకుమార్,జూనియర్ అసిస్టెంట్లు బుర్రి వెంకటేశ్వర్లు,హరికృష్ణ,బిట్ ఆఫీసర్ గిరి, మాజి సర్పంచ్ వేముల నాయక్,కుర్ర శంకర్‌నాయక్; నాగేష్,ముని,గోవిందు,తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు టైం పాఠశాల విద్యార్థిని ఎంపి క

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 13:*



ఈ నెల 16,17,18,తేదీలలో మెదక్ జిల్లాలో జరగబోయే యూ14 వాలీబాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు హాలియా మున్సిపాలిటీ లోని టైం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నా రివెన్ అనే విద్యార్థిని ఎంపిక అయింది. రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లా కు పాఠశాలకి పేరు తీసుకరావాలి అని ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ నులక రవీందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డ, పి.ఈ.టీలు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ, నవంబర్ 13, ప్రభాతవార్త....** రైతు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు . అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించి మాట్లాడారు ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎటువంటి మోసాలకు తావు లేకుండా పని చేస్తాయన్నారు.ఈ కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చు అన్నారు.తుఫాను కారణంగా తడిచిన పంటని ఎండపెట్టి నూరుపు వేయాలని, పండించిన ప్రతి గింజనీ, రంగుమారినా కూడ ప్రభుత్వం కొనగోలు చేస్తుందన్నారు. ,స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతుల వద్ద ఉన్న ధాన్యం నుండి శాంపిల్ సేకరించి తేమ శాతం,ఇతర నాణ్యత ప్రమాణాలు పరీక్షిస్తారని,రవాణా చార్జీలు,హమాలీ, గోనె సంచులకు నగదు చెల్లించేలా ఆన్‌లైన్ చేసి ట్రక్ షీట్ జారీ అయ్యేలా చేసి రైతుకు ఎఫ్‌టిఓ కాపీ అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,ముస్కు శ్రీనివాసరెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,ముత్తినేని కోటేశ్వరరావు, బాబు నాయక్,డేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య,కీతా లక్ష్మీనారాయణ, బోడపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నరేందర్ గౌడ్

*చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*



కౌండిన్య గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన గంగాపురం నరేందర్ గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ బుధవారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, గౌడ హక్కులు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు కేఎల్ఎం ప్రసాద్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీసు మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు లింగయ్య గౌడ్, చిన్నకాపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గంగాపురం భాస్కర్ గౌడ్, నాయకులు మామిడి స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

# మెరుగైన సేవలందించడానికి సిబ్బంది సమయ పాలన పాటించాలి

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆకస్మిక తనిఖీ





**నార్కట్‌పల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా॥పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు.బుధవారం మండలంలోని మాధవ యడవెల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా తీర్చిదిద్దడానికి సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని అన్నారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉన్న మందుల నిలవ కేంద్రాన్ని, అసంక్రమిత వ్యాధుల నివారణపై ఇచ్చు మందుల నిలువలను, ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో నిర్వహించే రిజిస్టర్లు మరియు రికార్డులను పరిశీలించి తగు సూచనలను అందించారు.ఆశా కార్యకర్తలు నిర్వహించే రిజిస్టర్లను కూడా పరిశీలించారు.ఆయన వెంట జిల్లా శిక్షణ ప్రోగ్రాం అధికారి డా॥కృష్ణకుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా॥పి.శ్రీహరి ఆదిత్య, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర వైద్యులు డా॥ఎస్.లావణ్య, మండల ఆరోగ్య పర్యవేక్షకులు టి.మధుసుధన్, ఆరోగ్య కార్యకర్తలు జై వీరమ్మ, బిజనాగమణి, ఆశా కార్యకర్త బి.పద్మ , ఎన్‌క్యూఏఎస్ అధికారులు మరియు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

### హద్దులు,కంచె ఏర్పాటు చేయాలంటూ ఆదేశం

*కట్టంగూర్,నవంబర్ 13,ప్రభాతవార్త*





కట్టంగూర్ మండలం పామనగుండ్ల శివారులో ట్రామా కేంద్రం ఏర్పాటుకు గుర్తించిన స్థలంలో హద్దులు,కంచె ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్‌ను ఆదేశించారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కట్టంగూరు మండలం పామనగుండ్ల శివారులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. 93సర్వేనంబర్లో ప్రభుత్వ స్థలంలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందని,ఈ స్థలానికి సంబంధించిన మట్టిని భూసారపరీక్షకు పంపించాలని,అదేవిధంగా స్థలానికి హద్దులు,కంచె ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు విషయమై జాతీయ రహదారి సంస్థతో సంప్రదించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. కలెక్టర్ సందర్శన సమయంలో మండల తహశీల్దార్ ప్రసాద్‌తోపాటు, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు,ఎంపిఓ చింతమల్ల చలపతి, మండల రెవెన్యూ అధికారి సిరిగిరి కుమార్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి జయసుధ, మాజీ సర్పంచి వడ్డె సైదిరెడ్డి, వివిధ శాఖల సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటి ఎన్నిక

నాంపల్లి,13నవంబర్,(ప్రభాతవార్త):

టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల మహాసభ బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సభలో టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ,ఎన్నికల అధికారిగా విచ్చేసిన గేర నరసింహా మాట్లాడుతూ అధ్యయనం సామాజిక స్పృహతో ముందుకు వెళుతున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ అన్నారు. మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయుల ,వారి కుటుంబాల సంక్షేమం కోసం సంక్షేమ నిధి అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మరణించిన కుటుంబాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కరికి 6 లక్ష రూపాయల చొప్పున ఒక కోటితి 86 లక్షల రూపాయలను అందజేయడం జరిగిందని,ఇది యుటిఎఫ్ సాధించిన గొప్ప విజయంగా భావిస్తున్నామన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర్లు, కొండమీది కృష్ణవేణి,కోశాధికారిగా శ్రవణ్‌కుమార్; ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా




భూతం భక్తుల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల విద్యాధికారి మల్లిఖార్జునరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కమార్,ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు, మండల బాధ్యులు జంపాల అనిల్, ఆనంద్ బాబు, పున్న కృష్ణయ్య, పల్లెటి వెంకటయ్య, బక్క దివంత, సతీష్, గిరి, సాదిక్, మమత, నియామత్,శిరీష,తబుసం,గణేష్,తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

మునుగోడు,13నవంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి నరసింహ తల్లి భీమనపల్లి ఎల్లమ్మ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు.ఆమె దశదిన కార్యక్రమానికి కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు బుధవారం హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఒక క్వింటా బియ్యంను అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మాదరగౌని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దాం యాదయ్య,జీడిమెట్ల పిచ్చయ్య, భీమనపల్లి రామలింగయ్య,జాల గిరి,జాల నరసింహ,జాల వెంకటేష్,బిజన్ కుమార్, సుక్క శ్రీశైలం,బోయపర్తి సంజీవ, జీడిమెట్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంజన్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజి మంత్రి హరీష్‌రావు

మర్రిగూడ,13నవంబర్,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండల కేంద్రంలోని పొనుగోటి అంజన్‌రావు అకాల మరణం చెందగా, బిఆర్ఎస్ మాజి మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం మర్రిగూడకు విచ్చేసి మృతుడి కుమారుడు దేశముఖ్‌ను పరామర్శించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని రోజులైనా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం దురదృష్ట కరమన్నారు. అదేవిధంగా రైతు బోనస్ ఇవ్వకుండా పక్క రాష్ట్రాలకు వెళుతూ అక్కడ ఎలక్షన్లకు ఇన్చార్జులుగా వెళ్లిన మంత్రులు తెలంగాణ రైతులు ఎక్కపోయినా పరవాలేదు ,మా పనులు మేం చూసుకుంటాం అంటూ విమానాల్లో తిరుగుతూ రైతులను గాలికి వదిలేశారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పాల్వాయి స్రవంతి,మాజి ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, దంటు జగన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్,నల్ల యాదయ్యగౌడ్,పందుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ క్రీడాకారుడికి పవర్ వెయిట్ లిఫ్టింగ్‌లో 3వ స్థానం

తిరుమలగిరి(సాగర్),13నవంబర్,(ప్రభాతవార్త):



మండల కేంద్రానికి చెందిన సీనియర్ సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ కబడ్డీ ప్లేయర్ జంగాల ఏడుకొండలు ఈ నెల 11,12,13 తేదీల్లో అస్సా రాష్ట్రం గోవటిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 3వ స్థానంలో గెలుపొందారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,క్రీడాకారులు, యువకులు ఏడుకొండలు గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని అభినందించారు.

## ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

తిరుమలగిరి(సాగర్),13నవంబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని మేకల కావలిద్వారా బుధవారం నాగార్జునపేట గ్రామ శివారులోని ఫారెస్టు భూమిలో చెట్లపొదల్లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం కుల్లి పోయిన స్థితిలో ఉండి,మృతదేహం వద్ద పురుగుల మందు డబ్బా ఉన్నట్లు సమాచారం అందుకున్న తిరుమలగిరి(సాగర్) పోలీసులు అక్కడి చేరుకుని శవం పక్కనే ఉన్న మృతుడి ఫోన్ ద్వారా అతని బంధువులకు సమాచారం అందించారు. వివరాల్లోకి వెళితే..అడవిదేవులపల్లి మండలం ,కొత్తనందికొండ గ్రామానికి చెందిన కొర్ర రాజశేఖర్ (24) అనే వ్యక్తి తన భార్య మమత, ఇద్దరు మగ పిల్లలతో హైద్రాబాద్‌లోని మీర్‌పేటలో నివాసం ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు.కాగా ఆర్థిక పరిస్థితుల కారణంగా మృతుడు అక్టోబర్ 27వ తేదీన నాగార్జున



సాగర్‌కు వచ్చి మరుసటి రోజు 28 తేదీన ఉదయం తన భార్య మమతకు ఫోన్ చేసి పురుగులమందు తాగు తున్నానని చెప్పి ఫోన్ కలువకుండా పెట్టుకున్నాడని, మృతిడి భార్య ,బంధువులు ఫోన్ చేసినా కలువక పోడంతో మృతుడి భార్య తన భర్త కనిపించడంలేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసు కున్నట్టు తెలిపారు.మృతుడి అన్న కొర్ర సురేష్ ఫిర్యాదు మేరకు తిరుమలగిరి(సాగర్) ఎస్ఐ వీరశేఖర్ కేసు నమోదు చేసుకుని ,శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడేటి కమ్యూనిస్టులే

డిండి,నవంబర్ 13,(ప్రభాతవార్త

1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ )100 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన నిర్వహించాలని వందేళ్ల సీపీఐ ప్రస్థానంలో ప్రజల కోసం పోరాటం సల్పి హక్కులను సాధించి విజయ కేతనం ఎగరేసిన ఎర్రజండా ఎప్పుడూ ప్రజల పక్షమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు.మంగళవారం రాత్రి తౌక్లాపూర్ సీపీఐ గ్రామ శాఖ సమావేశం భయ్యా శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ గ్రామ శాఖల నిర్మాణం, నూతన సభ్యత్వ పునరుద్ధరణ చేపడుతున్నట్లు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల నేపథ్యంలో పార్టీ క్యాడర్ సన్నద్ధం కావాలని సూచించారు.ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,శాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, ఎనమల్ల నవీన్, సోమిడి శ్రీనయ్య, రాములు, గోపాల్, అలయ్య, పర్వతాలు, నరేష్, మల్లేష్, అనిత, రాములమ్మ, సాయిలమ్మ, అలివేలు, వెంకటమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ నేత చేరాల నరసింహా కన్నుమూత


భూదాన్ పోచంపల్లి (ప్రభాత వార్త):

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకుడు రెండు పర్యాయాలుగా పోచంపల్లి కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ చేరాల నరసింహ బుధవారం రోజున అనారోగ్యం కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పబ్బు యాదయ్య, గోడల భూషణ్, మిరియాల కృష్ణమూర్తి, సుర్కంటి సాయి రెడ్డి, వలందాస్ సోమయ్య, మునుసూరి రాములు, మోసం శివ తదితరులు పార్థివదేహం వద్దకు చేరుకుని ఘన నివాళులర్పించడం జరిగింది.

## అసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ టి.ఈశ్వర్

రామన్నపేట, నవంబరు13 (ప్రభాతవార్త

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్‌గా డాక్టర్ టి.ఈశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూప రింటె ెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.వీరన్న ఆరోగ్య కారణాల రీత్యా తమ బాధ్యతలను ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ గా పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్‌కు పూర్తి బాధ్యతలు



అప్పగించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు.వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.




# ఉచిత చేప పిల్లల పంపిణీలో భారీ ఎత్తున అవినీతి

నకిరేకల్ ప్రభుత్వ వార్త నవంబర్ 13

నల్లగొండ జిల్లా నకిరేకల్ పెద్ద చెరువులో ఉచిత చేపపిల్లల పంపిణీలో భారీ ఎత్తున అవినీతి పంపిణీ చేస్తున్నామని చెప్తోన్న చేప పిల్లలకు, చెరువులో వదులుతున్న వాటికి మధ్య భారీ తేడా నకిరేకల్ పెద్ద చెరువు వద్ద అవకతవకలను గుర్తించిన ఎమ్మెల్యే వేముల వీరేశం అనుమానంతో లెక్కించాలని ఆదేశించిన ఎమ్మెల్యే వేముల వీరేశం లెక్కింపులో అసలు వ్యవహారం వెలుగులోకి పంపణీ చేస్తామన్న చేపపిల్లలకు, ట్యాంకుల్లో ఉన్నవాటికి మధ్య తేడా 13500 పంపిణీ చేసే సమయంలో అక్కడే ఉన్న జిల్లా మత్స్యశాఖ అధికారి ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం చేసే వరకు కనీసం ఎన్ని చేప పిల్లలు ఉన్నాయో కూడా పట్టించుకోని వైనం కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు అవుతున్నారని ఎప్పటి నుంచో ఆరోపణలు? కాంట్రాక్టర్లు తీసుకొచ్చే చేప పిల్లల లెక్కలను, నాణ్యతను అసలే పట్టించుకోని అధికారులు విచ్చలవిడిగా మోసాలకు పాల్పడుతోన్న కాంట్రాక్టర్లు 202223, 202324 సంవత్సరాల్లో చేప పిల్లల పంపిణీలోనూ భారీ అవకతవకలు? 2022 సంవత్సరంలో పంపిణీ చేశామని చెప్తోన్న చెరువుల సంఖ్య 1031 అధికారులు పంపిణీ చేశామంటున్న చేప పిల్లల సంఖ్య 5 కోట్ల 66 లక్షల 19 వేలు చేసిన ఖర్చు 5 కోట్ల 4 లక్షల 34 వేలు 2023 సంవత్సరం లెక్కలు చేప పిల్లలు వదిలిన చెరువులు 469 వదిలిన చేప పిల్లలు 4 కోట్ల 26 లక్షల 67 వేలు చేసిన ఖర్చు 5 కోట్ల 92 లక్షల 81 వేలు వెయ్యికి పైగా చెరువుల్లో వదిలిన చేపపిల్లలు 5.66 కోట్లు ఉండగా 469 చెరువుల్లోనే వదిలిన చేప పిల్లలు 4.26 కోట్లు అని అధికారుల లెక్కలు అసలు గతేడాది ఏ చెరువులోనూ సరిగా నీరు కూడా లేని వైనం 2022 కి 2023 కి చేసిన ఖర్చులోనూ భారీ వ్యత్యాసంపై అనుమానాలు 5.66 కోట్ల చేప పిల్లలకు చేసిన ఖర్చు రూ. 5.04 కోట్లు 4.26 కోట్ల చేప పిల్లలకు చేసిన ఖర్చు రూ. 5.92 కోట్లు

# నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నిక ఏకగ్రీవం

చిట్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త



నల్గొండ జిల్లాఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించగా చండూరు కు చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా తాజా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నల్గొండకు చెందిన లక్ష్మీ శెట్టి శ్రీనివాస్, కోశాధికారి గా మిర్యాలగూడ కు చెందిన జైని రాములు ,అదనపు ప్రధాన కార్యదర్శిగా నల్గొండ కు చెందిన నాళ్ల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. యువజన విభాగ్ అధ్యక్షునిగా గుండా నాగరాజు, మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య, మెంబెర్ షిప్ కమిటీ చైర్మన్ గా వనమా మనోహర్, రాజకీయ కమిటీ చైర్మన్ గా ముచ్చర్ల యాదగిరిలు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యామా దయాకర్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గారు , తేలుకుంట్ల జానయ్య ల సమక్షంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.

# పేద ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే

### సీపీఐ శతవార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి

### ఆపార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30న నిర్వహించనున్న సీపీఐ శతవార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆపార్టీ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సీపీఐ తమ పాత్ర పోషించిందన్నారు. దున్నేవాడిదే భూమి, గీసే వాడిదే చెట్టు అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలకు సీపీఐ నాయకత్వం వహించిందన్నారు. తాత్కాలికంగా కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బలు తగిలినా పెట్టుబడ దారి విధానాలకు, పాలకులు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ఎర్రజెండాతో పేద ప్రజలను చైతన్యం చేస్తూ సీపీఐ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. సుధీర్ఘపోరాట చరిత్ర కలిగిన సీపీఐ డిసెంబర్ 26 నాటికి వందేళ్ళ పూర్తికావొస్తున్నదని తెలిపారు. ఆపార్టీ జిల్లా



కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసి ఆధునీకరణను సీపీఐ స్వాగతిస్తుందన్నారు. మూసీ నీరు కలుషితమై ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగకపోగా అనేక వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. మూసి ఆధునీకరణ హైదరాబాదుకే పరిమితం కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా వరకు చేసి ముఖ్యంగా రైతాంగానికి సాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం 2025 సంవత్సరానికి పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్ రావు, సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా లక్ష్మయ్య, సీమ అంజయ్య, సర్గాల అశోక్, జిల్లా యాదయ్య, బెదరకోట సైదులు, గోపగోని శేఖర్, పానుగుళ్ల శివ, రత్నం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అభినయశ్రీ

చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని **పాలకూరి అభినయశ్రీ** ఇటీవల సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లోని విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల హెచ్ఎం జి.రామ్మోహన్, గణిత ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన అభినయశ్రీకి పదోతరగతి అనంతరం రెండేళ్ళ పాటు కార్పోరేట్ స్థాయి కళాశాలలో ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఉచితంగా విద్యను అందిస్తారని వారు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అభినయశ్రీని ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# తాగి అల్లరి చేసిన ఐదుగురికి జరిమానా

### రూ.10వేల జరిమానా

**డిండి,నవంబర్ 13,ప్రభాతవార్త** దసరా రోజున మద్యం సేవించి న్యూసెన్స్ చేయడంతోపాటు పలువురిపై దాడిచేసేందుకు యత్నించిన ఐదుగురి వ్యక్తులకు రూ.పదివేల జరిమానా విధించినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం దసరా రోజున మండలంలోని తవక్లాపూర్‌నకు చెందిన సంపంగి బాలకృష్ణ, నారిమళ్ల సాయికిరణ్, సంపంగి ఆంజనేయులు, సంపంగి అరవింద్, కిన్నెర రాకేష్‌లు మద్యం సేవించి అల్లరి చేయడంతోపాటు పలువురిపై దాడికి యత్నించడంతో కేసు నమోదు చేయగా వారికి ఒక్కొక్కరికి రూ. 2వేల చొప్పున జరిమానాతోపాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా కోర్టు ఆవరణలో శుభ్రం చేయాల్సిందిగా బుధవారం మార్నింగ్ కోర్టు మెజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య తీర్పును వెల్లడించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన


చిట్యాల రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :



హైదరాబాద్ విజయవాడ 65వ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల్లో క్షతగాత్రులకు సకాలంలో చికిత్స ను అందించి ప్రాణాలను కాపాడటానికి ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 201, గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 485 లోని ప్రభుత్వ భూములను ఆమె పరిశీలించారు. ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమైన భూముల వివరాలను చిట్యాల తహశీల్దార్ కృష్ణనాయక్ ను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగగానే క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్య చికిత్సను అందించేందుకుగాను ట్రామాకేర్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య

చిట్యాల, నవంబర్ 13, ప్రభాతవార్తన



సిపిఎం చిట్యాల మండల పార్టీ కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య, సహాయ కార్యదర్శి గా కత్తుల లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. మంగళవారం సిపిఎం మండల మహాసభ లో నూతనంగా కార్యదర్శి, సహాయ కార్యదర్శి లతో పాటు మండల కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా జిట్ట నగేష్, అరూరి శ్రీను, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, మెట్టు నర్సింహ,నెలికంటి నర్సింహ,లడే రాములు, మెట్టు పరమేష్,పంది నరేష్, కోనేటి రాములు, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,నకిరేకంటి రాములు,దేశబోయిన సరస్వతి,జిట్ట స్వామి,మాదరబోయిన వెంకన్న లను మహాసభ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

# చిరుమర్తి పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది

రామన్నపేట, నవంబరు13 ప్రభాతవార్త

స్థానికంగా ఏర్పాటు చేస్తున్న అంబుజా సిమెంటు ఫ్యాక్టరీపై వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకు,రైతు రుణమాఫీ అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ కోసం పోరాటం చేస్తున్నందుకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మాజీ ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల పక్షాన పోరాడితే మా నాయకునిపై కక్ష సాధిస్తున్నందుకు వారికి ఏమైనా జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.



# నల్గొండ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో కావాల్సిన మౌలిక వసతులపై ప్రణాళిక రూపొందించాలి

మున్సిపల్ అధికారులను ఆదేశించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 13** బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీలో నూతన డంపింగ్ యార్డ్ నిర్మాణానికి స్థలాన్ని చూడాలని, స్లాటర్ హౌస్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ లేకుండా చూడాలని, పట్టణం చుట్టూ మినీ డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేయాలని అలాగే నల్గొండ మున్సిపాలిటీలో పారిశుధ్యంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ కార్యాలయంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు ఇదివరకే మంజూరు చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా టెండర్లను పిలిచి 6 నెలల్లో ఈ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డైట్ కళాశాల ముందున్న శిథిలావస్థలో ఉన్న ప్రహరీని పూర్తిగా తీసేసి కొత్త ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో మొత్తానికి సెంట్రల్ లైటింగ ను పూర్తి చేయాలని అన్నారు.వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ప్రతిరోజు ప్రతి ఒక్కరికి వంద లీటర్ల తాగునీటిని అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని, ఇదివరకే పట్టణంలో పాత వాటర్ ట్యాంకులు 16 ఉండగా ,అమృత్ లో మరో 10జ కొత్త ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందుకు తగ్గట్టుగా స్టోరేజ్ కెపాసిటీ పెంచి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు .త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నాటికి అన్ని ప్రతిపాదనలతో సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అలాగే హాలియా మున్సిపాలిటీకి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు ,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ని సంప్రదించి డిపిఆర్ ను రూపొందించాలని మంత్రి ఆదేశించారు.మిర్యాలగూడ శాసనస సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజల సంక్షేమమే తన ధ్యేయం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ నవంబర్ 13 ప్రభాతవార్త** ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత అంశాలకు సంబంధించిన పిర్యాదుదారులు ఎక్కువ ఫిర్యాదులు సమర్పించారు. ఉద్యోగ ,ఉపాధి , పెన్షన్ మంజూరి తదితర అంశాలపై ఎక్కువ మంది మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు . ఈ సందర్భంగా మంత్రి నల్గొండ సెంట్రల్ లైబ్రరీకి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే పుస్తకాలను లైబ్రరీ సెక్రెటరీ బాలమ్మ,లైబ్రేరియన్ నాగయ్య లకు అందజేశారు. అంతేకాక పెద్ద సూరారంకు చెందిన విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ అధికారి వెంకటరామిరెడ్డి కుమారుడు డాక్టర్ ఏడుదొడ్ల సూర్యప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మోనికలు అదే గ్రామానికి చెందిన బీటెక్ 2 వ సంవత్సరం చదివే విద్యార్థి ముసుకు సుమన్ కు 40 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ టాప్ ను ఇవ్వగా మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తదితరులు ఉన్నారు

# ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి కుటుంబానికి న్యాయం చేయాలి

*కొండమల్లేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త :*

బాసర త్రిపుల్ ఐటీ కాలేజీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యదర్శి చేపూరి కార్తీక్ మాట్లాడుతూ బాసర త్రిపుల్ ఐటిలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని, సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధాకరమని గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారన్నారు.బాసర త్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు పోతున్నా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బాసర త్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే బాసర త్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఏబీవీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపాడు.ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ రామ్, కార్తీక్, నగర కార్యవర్గ సభ్యులు కుమార్, కార్తీక్, అర్జున్, నవీన్, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.




# పరిమితికి మించి ఎక్కువ పాసింజర్స్ ఉంటే కఠిన చర్యలు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

*కొండమల్లేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త :*




పరిమితికి మించి పత్తికూలీలను ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం పేర్వాల నుంచి చింతపల్లి వైపు ఆటోలో పరిమితికి మించి 20 మంది పత్తి కూలీలను ఎక్కించుకొని నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ మారం ఆంజనేయులుపై కేసు నమోదు చేశామన్నారు. ఆటో డ్రైవర్లకు మరియు ఇతర ట్రావెల్ వాహనాలకు పోలీసు వారి సూచనలు ఏమనగా ఎవరైనా పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకున్న అట్టి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.పాఠశాలలో విద్యార్థులతో వెళుతున్న ఆటోవాహనాలు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. విచ్చలవిడిగా ఆటోలలో ప్రయాణికులను కూర్చో బెట్టుకొని ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు ఆటో డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పేపర్స్ ఉండాలని అన్నారు.ఆల్కహాల్ సేవించి ఆటోలు నడిపినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే


*పెద్ద అడిశర్లపల్లి (నేరడుగొమ్ము)13నవంబర్.ప్రభాతవార్త:*

నేరెడుగొమ్ము మండల మాజీ ఎంపీటీసీ గిరి భువనేశ్వరి యాదయ్య గారి కుమారులు గిరి విఘ్నేశ్వర్, దిక్షిత్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుక శివ సాయి గార్డెన్ డిండి రోడ్డు వద్ద జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుక కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని,చిన్నారులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య, పిఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్, గోవింద్, పార్వతి చందు నాయక్,జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,నాయకులు గడ్డం వెంకటయ్య, యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 12*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక విజయవిహార్ లో బుధవారం మాల మహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోలి సైదులు,చైర్మన్లు బోగరి విజయకుమార్, తెలగమల యాదగిరి, జిల్లా సీనియర్ నాయకులు నామ లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నియోజకవర్గస్థాయిలో కమిటీ ఏర్పాటులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూతన కమిటీని ఏర్పాటు చేయటం

# ఓయూ వ్యాయామ విద్యలో డాక్టరేట్ పొందిన బోనాల మహేష్

*అడ్డగూడూరు, నవంబర్ 13 ప్రభాత వార్త :*

విద్య ఎరుగని నిరుపేద కుటుంబంలో బోనాల యాదమ్మ, బోనాల యాదగిరిలకు యాదాద్రి జిల్లా, అడ్డగూడూరు మండలం, జానకీపురం అనే మారుమూల గ్రామంలో జన్మించిన బోనాల మహేష్ చిన్నప్పుడు నుంచి చదువుతోపాటు ఆటలు అంటే ఇష్టం. విద్యకు పేదరికం అడ్డు రాదని భావిస్తూ స్వగ్రామంలో ఐదోతరగతి వరకు చదివి, అడ్డగూడూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. సైఫాబాద్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ సమయంలో తండ్రిని కోల్పోయిన మహేష్. అధైర్య పడకుండా ఇంటి పెద్దగా కుటుంబ భారాన్ని మోస్తూ ముందుకు సాగుతూ ఉస్మానియా యూనివర్సిటీ పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించి ఎంపీఈడి పూర్తిచేసి 2019లో ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ ఉద్యోగం పొందారు. దీంతోపాటు మరో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించి నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. యుజీసీ నిర్వహించిన నెట్ పరీక్షలో (నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఉత్తీర్ణత సాధించి ప్రిన్సిపల్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఓయూ సీనియర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ పర్యవేక్షణలో వ్యాయామ విద్య విభాగంలో "ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రెనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ క్రీడాకారులు" అను అంశంతో మహేష్ ఆయన పరిశోధన సిద్ధాంత గ్రంధాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఈ పరిశోధనకుగానూ ఉస్మానియా యూనివర్సిటీ బుధవారం మహేష్ కి డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. ప్రస్తుతం వలిగొండ మండలంలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పీహెచ్‌డీకి సహకరించిన ప్రొఫెసర్లు లక్ష్మీకాంత్ రాథోడ్, రాజేష్ కుమార్, దీప్లాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యనేభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం తన లక్ష్యమని తెలిపారు. డాక్టరేట్ అందుకున్నా ఆయనకు కుటుంబీకులు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.

*బీబీనగర్ నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ మండల అధ్యక్షులు లోక దాస్ పవన్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. వసతిగృహాల విద్యార్థులే మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నారు. వారికి మాత్రం మధ్యాహ్న భోజనం నిధులు పెంచలేదు. ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన నిధులు పెంచాలన్నారు. మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఏ విధంగా పోరాటాలు చేసామో అదేవిదంగా మధ్యాహ్నం భోజనం బిల్లుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ తెలిపారు. తక్షణమే నిధులు పెంచి ఇవ్వాలని అదేవిధంగా పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిలిగొండ వినయ్, సన్నీ, బన్నీ, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తాజ్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

*భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త :*

భువనగిరి మండలపరిధిలోని తాజ్పూర్ గ్రామంలో బుధవారం సామాజికవేత్త, గ్రామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా సహకారం తో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యల విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం లో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తు లో మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సమిష్టిగా కృషి చేద్దాం.

*మోత్కూర్ నవంబర్ 13 ప్రభాతవార్త*

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అధ్యాపకులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సమిష్టిగా కృషి చేయాలని తల్లిదండ్రుల కృషి అధ్యాపకుల తోనే ఉత్తమ ఫలితాలు సహకారం లభిస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ అన్నారు బుధవారం కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాంబోజు మహేందర్ మదూరి వెంకట్ రెడ్డి కొల్లూరి మల్లేష్ శ్వేత ఎడ్ల జ్యోతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు




# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

*గుండాల,నవంబర్ 13 ప్రభాత వార్త.*

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలువేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు, గుండాల మండలంలోని మాసాన్ పల్లి, రామారం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 450 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ గోపాల్ దాసు ముత్తమ్మ , అండెం రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ ,గోపాలమిత్రలు వంగూరి గోవిందు,కృష్ణ ,నరేష్, శ్రీను సోమా శేఖర్ రైతులు పాల్గొన్నారు.






# కాళోజి ఆశేసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

*మోత్కూర్ నవంబర్ 13 ప్రభాతవార్త.*

కాళోజీ నారాయణ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు బుధవారం నాడు మోత్కూరు లో ఆయన 22 వ, వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి తన రచన కలం తో గళం విప్పిన గొప్ప వ్యక్తి కాళోజీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి స్థానిక నాయకులు చెరుకు ఉప్పలయ్య, కోల రాములు, బొబ్బలి బిక్షం, బోడ శ్రీరాములు, బైరు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

*:బీబీనగర్ నవంబర్ 13 ప్రభాతవార్త:*

పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళ డిగ్రీ కళాశాల లో ఏ ఎఫ్ సి ఎ టి, సిడిఎస్ శిక్షణ ఇచ్చుటకు మాథ్స్, రీజనల్ ఇంగ్లీష్, జనరల్ అవేర్నెస్, జనరల్ సైన్స్ సబ్జెక్టులలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నిరూప తెలిపారు. పీహెచ్డీ/ సెట్/ నెట్/ పీజీ అర్హతతో పాటు బోధన అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు ఆసక్తి గలవారు డిసెంబర్ 2వ తేదీల్లో కళాశాల ఆఫీసులో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# వర్ధంతిని పురస్కరించుకొని పుస్తకాల బహుకరణ

*మోత్కూర్ నవంబర్ 13 ప్రభాతవార్త.*

మాజీ సర్పంచ్ మేకల రాజేశ్వరరావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వారి కుమారుడు మేకల శశి కుమార్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థి విద్యార్థులకు 125 ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను విద్యార్థులకు బహుకరించారు ఈ సందర్భంగా మేకల శశి కుమార్ మాట్లాడుతూ తన తండ్రి గారి జ్ఞాపకార్థం మరికొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నామని అందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటామని ఆయన తెలిపారుఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంచార్జి హెచ్ ఎం అరవింద్ రాయుడు మరియు ఉపాధ్యా బృందం సరస్వతి మాత పూజ నిర్వహించి పుస్తక వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్య బృందం అక్కినపల్లి వెంకటాచారి, రామ్ ప్రసాద్, ఉప్పలయ్య, వెంకటయ్య, రామ కృష్ణ, రవి కుమార్, ప్రవీన్, నర్సింహా, శంకర్, లింగయ్య, వెంకట్, అశో క్, వెంకన్న జయశ్రీ లలితకుమారి, స్వప్న, విమల మేక రాజేశ్వర్ రావు మన వడు విజయ్ రాజ్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించండి..మద్దతు ధర, బోనస్ పొందండి



**-అలగడప ఫాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ**

*మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త*

మధ్య దళాకారులను అశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే సన్నరకం ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌తో పాటు గ్రేడ్-1 రూ.2320, గ్రేడ్-2 రూ.2320 పొందాలనిమిర్యాలగూడ మండలం అలగడప ఫాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో రామకృష్ణమాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వ మార్గదర్శకాలమేరకు రైతులు నిర్ణీత తేమతో ధాన్యాన్ని తరలించి ప్రయోజనం పొందాలన్నారు. ధాన్యం విక్రయాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికితీసుకరావాలని, రైతులు నిర్వాహకులకు సహకరించాలన్నారు. అయన వెంట సిఇఒలు మచ్చ లచ్చయ్య, యాదగిరి, మార్కెట్ సూపర్‌వైజర్‌అరుణ్, ఎఇఒలు అఫ్రీన్, రమేష్‌నాయక్‌లున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులను నియమించాలి



**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

*మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి బిసి అభ్యర్థులను నియమించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బిసి యువజన సంఘంసమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూనల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు అవకాశం కల్పించాలని, ఉపాధ్యాయ ఎన్నికల్లో అత్యధికంగాబిసి ఓట్లు ఉన్నప్పటికీ కూడా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు అగ్రవర్ణాలకు అవకాశం కల్పిస్తూ ఉండడం బాధాకరమన్నారు. మూడు ఉమ్మడిజిల్లాలో అత్యధికంగా బిసి ఓట్లు ఉన్నప్పటికీ కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిసి అభ్యర్థిని ఎందుకు నియమించడం లేదని అయన ప్రశ్నించారు.బిసిలను అన్ని రంగాలలో అణచివేస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని, బిసిలను నేటికి విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక రంగాల్లోఅణగతొక్కుతూ బిసిల ఓట్లతో గద్దెనెక్కిన పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు బిసి అభ్యర్థులను ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని అయన అవేదన వ్యక్తంచేశారు. బిసి అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికలకు పనికిరారా అని అయన హెచ్చరించారు. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులకు కాకుండాఅగ్రవర్ణాలకు అవకాశం కల్పిస్తే బిసి సంఘాల నుండి అభ్యర్థిని నియమించి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్,కిరణ్, పర్స నబోయిన అనిల్, సైదులు, శంకర్, రమణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



*త్రిపురారం. ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత వానాకాలం సీజన్ లో సన్న రకం దాన్యం కొనుగోలు కొరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులకు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ ఏం మురళి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ గాజుల ప్రమీల, మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, ఏ ఈ ఓ స్వాతి లతో కలిసి ధాన్యం తే మ శాతాన్ని యంత్రం ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బు సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి,దినివీ కే. నర్స య్య,మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుము డీ మాళ్ళ బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బి. నరేందర్, చింతల చంద్రారెడ్డి, రాం చంద్రయ్య, అనంతరెడ్డి, వెంకటరమణ, అంబటి రాము వెంకట్ రెడ్డి, పద్మ, ఏఎంసీ డైరెక్టర్ కూరపాటి సైదులు, పాక్స్ డైరెక్టర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులపై "ఆల్ఫా" కర్క షత్వం.

*త్రిపురారం.ప్రభాతవార్త:*

ఫ్రీ స్కూల్ కు వెళ్లవలసిన వయసులో కుటుంబ ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా, ఆంగ్ల మాధ్యమం పై ఆశతో ప్రై వేటు చదువులపై మోజుతో ఫీజులు కట్టి దెబ్బలు తింటున్న చిన్నారుల ఘటన మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో హోం వర్క్ చేయలేదని, బూట్లు వేసుకోలేదని ఏడుగురు యూకేజీ చిన్నారులను గుంజీలు తీయించడంతోపాటు క్రమశిక్షణ పాటించడం లేదని ఓ విద్యార్థిని చితకబాదిన పాఠశాల టీచర్లు బాల్తి శశికళ, అవడోజు రమణల కర్క షత్వం కంటతడి పెట్టిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. దీనిపై బాలల హక్కుల నాయకులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తా:లీనివీ రవి నాయక్. మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో చిన్నారులపైభౌతిక దాడి, వేధింపుల ఘటనపై విచారణ చేసిన ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని , పూర్తి నివేదిక ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని చిన్నారులపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఉపేక్షించేది లేదన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి

*మేళ్లచెరువు నవంబర్ 13 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల నమోదు చేసే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాలను తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సర్వేకు మండల ప్రజలంతా సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కాకుమాను వెంకటరెడ్డి, మహ్మద్ మోషన్ బాబా, కన్నెకంటి శైలజ, దేవిశెట్టి రమణ, చింతలచెరువు గోపి, పొ నగండ్ల నారపురెడ్డి, హాబీబున్నీసా, రాంరెడ్డి శ్రీనివాస్, చలికంటి నరేష్, హసావత్ సుశీల, మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు ఎను ృమరేటర్లు, గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# రెడ్డికాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలన

*మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరుబాలు, స్థానిక మున్సి పల్ కౌన్సి లర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు పరిశీలి ంచారు. నివాస గృహాల మురుగు నీటి వ్యర్థాల మళ్లింపు కోసం చేపడుతున్న పనులతో కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారమవుతుందన్నారు.

# దేశ వ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలి

*మిర్యాలగూడ, నవంబర్ 13 ప్రభాతవార్త*



కార్మిక చట్టాల రద్దు రైతు ప్రయోజనాలే లక్ష్యంగా నవంబర్ 26న దేశ వ్యాప్త నిరసనలు చేపడుతున్నట్లుఐఎన్టీయూసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం మిర్యా లగూడ పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసినసమావేశంలో అయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలు విభజన పద్దతిని పటిస్లుందన్నారు. ఐక్య సంఘాల అధ్వర్యంలో చేపట్టనున్న అందోళనలో కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌పి.వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్‌పాషా, నాయకులు విక్రమ్, రమేష్, అఫ్జల్, మతీన్, టి.రాములు, విజయ్, మేకలవీరయ్య, పి.సైదులు, అర్.రాములు, టి.బుచ్చిబాబు, ఎంఎ ఖలీల్, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 18 లోగా దరఖాస్తు చేసుకోండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ రేషన్ షాపుల డీలర్ పదవికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. బుధవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 2, సత్యనారాయణపురం బీసీ కేటగిరీకి, ఘంటా రావు క్యాంపు, కంప సాగర్, జనరల్ కేటగిరీకి, బడాయి గడ్డ, వస్రా ం తండా ఎస్ టి కేటగిరీకి రిజర్వ్ చేసినందున



దరఖాస్తుదారు విధిగా అదే గ్రామపంచాయతీకి చెందిన వారై ఉండడం తో పాటు, ఆయా ఖాళీలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, పదవ తరగతి ఉత్తీర్ణతఆపై విద్యార్హ తులు కలిగి, 18 నుండి 40 ఏండ్ల లోపు వయసున్న అభ్యర్థులను ప్రభుత్వం నిర్వహించే ( 80 మార్కుల రాస పరీక్ష, 20 మార్కుల మోఖిక పరీక్ష )పరీక్షల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.కనీస మార్కులు 32 అని, ఆ పై మార్కులు వచ్చిన వారిని 1:5 ప్రాతిపదికన మోఖిక పరీక్షకు అనుమతించనున్నట్లు తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మోతె..నవంబర్13, ప్రభాత వార్త..*

చికిత్స పొందుతూ ఒ కవ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోల్ తండా లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బానోతు నాగరాజ్ ( 25 ) రెండు సంవత్స రాల క్రితం తన వ్యవసాయ బావి వద్ద కాలుజారి బావిలో పడగా తొంటి, నడుము భాగంలో తీవ్ర గాయాలయ్యాయి, చికిత్స చేసిన గాయాలు తగ్గకపోవడంతో, మనస్థాపానికి గురై అక్టోబర్ 26న ఇంటి వద్ద పురుగుల మందు సేవించాడు. హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి ఇద్దరు పిల్లలు కలరు. అన్న బానోతు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు

# స్వామి వారి కృపతో గ్రామస్తులు సుఖశాంతులతో ఉండాలి

## ..ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె.. నవంబర్13, ప్రభాతవార్త.

.పార్వతీ సమేత శ్రీ నాగ లింగేశ్వర స్వామి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే పద్మావతి స్వామి వారిని వేడుకున్నారు. బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో కొండపల్లి వంశస్థులు 50 లక్షల వ్యయంతో నాగుల గుట్టపై నిర్మించిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చూసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని స్వామివారి దర్శనం చేసుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. బంధువుల రాకతో గ్రామంలో జన సందడి నెలకొంది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్



కొండపల్లి గోపాల్ రెడ్డి , టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి , మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి పుల్లారావు ,ఉర్లుగొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చైర్మన్ వెంకట లక్ష్మీ నరసింహారెడ్డి ,రవీందర్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి , జితేందర్ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

మోతె.. నవంబరు13, ప్రభాతవార్త

.మండలంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి శ్రీకారం చుట్టారు. బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ, హుస్సేనాబాద్, రాఘవపురం, నామవరం, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం హైవే నుంచి బీక్యా తండ వరకు సి ఆర్ ఆర్ నిధులు 1.50 లక్షలతో బీటీ రోడ్, రాఘవాపురం నుంచి నామవరం వరకు సి ఆర్ ఆర్ నిధులు రూ 85 లక్షలతో బీటీ రోడ్, హుస్సేనాబాద్, ఉర్లుగొండ గ్రామాలలో 12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణాలు, నామవరం గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.



ఆశా, మాజీ జెడ్పిటిసి పి. పుల్లారావు, రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , తహసిల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు , మండల నాయకులు గురువారెడ్డి, సామ చిన వెంకటరెడ్డి, పి ఆర్ డిఈ హర్ష ,హుస్సేనా బాధ గ్రామ శాఖ అధ్యక్షులు లింగయ్య, మాజీ సర్పంచ్ ఆంధ్ర రెడ్డి ,పులి ఈదయ్య గౌడ్,మామిడి వెంకటేశ్వర్లు, గడ్డం రామిరెడ్డి , చిరంజీవి,కొరుపెల్లి విక్రమ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తుంగతుర్తి. నవంబర్ 13. ప్రభాతవార్త

అతివేగంగా నిర్లక్ష్యంగా బైక్లు నడుపుతూ వెనక నుండి మరో బైకును ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన తెలంగాణగురుకుల పాఠశాల సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కుమార్, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గాజుల రామ య (59) మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల సమీపంలో365 జాతీయ రహదారిపై తన బైక్పై తుంగతుర్తి నుండి మద్దిరాల వైపు వెళ్తుండగా అదే సమయంలో తుంగతుర్తి నుండి మద్దిరాల వెళుతున్న టీఎస్ 07 నీఠి 3210 నెంబర్ గల బైక్ పై మరో వ్యక్తి దేశగాని ప్రశాంత్ మరో బైక్ ప్రమాదవశాత్తు వెనుక నుంచి బలంగా అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో గాజులరామ య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుడి కుమారుడు గాజుల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

# నమోదు కార్యక్రమం జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14,

హుజూర్‌నగర్‌నియోజ కవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పలువురు టిడిపి నాయకులు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో నియోజకవర్గస్థాయి టిడిపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ, అనుబంధాల సంఘాల నాయకులు విస్తృతంగా పర్యటించి సమన్వయంతో పనిచేసి టిడిపి సభ్యత్వ నమోదును నియోజకవర్గంలో పెంచాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ్స్. అలీ, బెల్లంకొండ రామ జోగి, నేలపట్ల అంజయ్య, గార్లపాటి శ్రీనివాస్, చాగంటి వెంకటేశ్వరరావు, ఎలక వెంకటేశ్వర్లు, కుమార్, రాజు అంజి, రావుల లింగయ్య, వీర భద్రయ్య, బ్రహ్మయ్య, మధు సాయిరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్13, ప్రభాతవార్త:



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో స్వయంవెలిసిత శ్రీ ఆది వరాహలక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో పవిత్రోత్స వాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. బుధవారం ఆరాధన, సేవా కాలం, బాలభోగం, యగశాల ప్రవేశం, తోరణ ద్వజ కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర, ఆదివాస హోమములు, నిత్య పూర్ణాహుతి, మంగళాశాసనం తదితర పూజలు నిర్వహించారు . అనంతరం తీర్థ ప్రసాద గోష్టి జరిపారు. సాయంత్రం భక్తులచే శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేశారు . అర్చకులు చతుస్థానార్చన, నిత్యహోమము, నిత్య పూర్ణాహుతి, ధాన్య, పుష్ప, అదివాసములు, తదుపరి తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో: ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య. ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, యజ్ఞాచార్యులు ముడుంబై పవన్ కుమారా చార్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యజ్ఞాచార్యులు ముడుంబై పవన్ కుమారా చార్యులు, ముడుంబై లక్ష్మీనాథచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

# కందిబండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

మేళ్లచెరువు నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 14వ తేది గురువారం విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతులు చేస్తున్నందున ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని బుధవారం విద్యుత్ మండల అధికారి వెంకటేశ్వర్లరెడ్డి తెలిపారు.

# సూర్యాపేట వార్త

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

తిరుమలగిరి నవంబర్ 13 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, గ్రామ శాఖల అధ్యక్షులు నాయిని కృష్ణ, ఎల్లంల నాగరాజు, కొక్క నాయక్, సుధాకర్, బొడ్డు బాలకృష్ణ, బానోత్ భాస్కర్, రామోజీ, ప్రేమ్ సాగర్,సైదా నాయక్, భీమానాయక్,దండుగల యాదగిరి, పత్తేపురం సుధాకర్, బోండ్ల వంశీ, తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

.నూతనకల్.. నవంబర్ 13 ప్రభాతవార్త.



.మండల కేంద్రానికి చెందిన మద్ది బిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆలయ చైర్మన్ దేవి రెడ్డి నర్సిరెడ్డి 50 కేజీల బియ్యాన్ని బుధవారం ఆర్థిక సహాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని లక్ష్మణ్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ చెక్కులు అందజేత

్.నాగారం నవంబర్ 13



తిరుమలగిరి మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిది అని అన్నారు.నాగారం మండలంలో 24 మంది లబ్ధిదారుల గాను 9,80,000 రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటరెడ్డి పాశం యాదవ రెడ్డి బత్తుల కరుణాకర్ గట్టు లక్ష్మీకాంత్ పానుగంటి నరసింహారెడ్డి కసిరెడ్డి రామిరెడ్డి జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# వివాహిత మృతి

మద్దిరాల నవంబర్ 13 ప్రభాతవార్త

:భార్యాభర్తల మనస్పర్ధాలతో పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్న నేమిల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్న నేమిల గ్రామానికి చెందిన దెబ్బేటీ గణిత వయసు 33 సంవత్సరాలు ఖమ్మం జిల్లాకు చెందిన గణితకు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం చిన్ననేమిలా గ్రామానికి చెందిన మహేష్ కు గత ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు తరచూ భార్యాభర్తల మధ్య మనస్పర్ధల కారణంగా గొడవలు కాగా మనస్తాపానికి గురి చెంది ఉదయం ఐదున్నర గంటలకు తన సొంత పత్తి చేనులో పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది మృతురాలు యొక్క తండ్రి దడిదల జగ్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్షలనిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆస్పత్రికి తరలించి అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై వీరన్న తెలిపారు

# 15 రోజులలో జిల్లాలోని ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తాం

## -యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:





రైతులు ఎవరు అధైర్య పడద్దని రానున్న 15 రోజులలో జిల్లాలో ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు, బుధవారం మండల పరిధిలోని జూలూరు మరియు పోచంపల్లి పిఏసిఎస్ సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాల్లో మొత్తం 370 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని దాదాపు ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వారు అన్నారు మరియు 47 సన్నధాన్యం కేంద్రాల ద్వారా 500 రూపాయలు బోనస్ ఒక క్వింటల్ ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు, కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, పోచంపల్లి తహసీల్దార్ మహేందర్ రెడ్డి, ఏవో శైలజ, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, సీఈఓ మానస తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు వర్ధంతి

## -నివాళులు అర్పించిన బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో పద్మ వీభూషన్ కాళోజీ నారాయణ రావు 22వ వర్థంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణ రావు అని, తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారని, తెలంగాణ భాషను యాసను ఆదరించాలని చెప్పినా ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయని కొనియాడారు. పుట్టుక నీది, చావు నీది బ్రతుకంతా దేశానిద్దని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్, యాదగిరిగుట్ట పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మ్యునైజేషన్ షెడ్యూల్ ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి

కొండూర్ ,ప్రభాతవార్త నవంబర్ 13.



మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ను ఖచ్చితంగా పాటించి, పిల్లలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కే .రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయ న మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్ (ఐ ఎల్ ఆర్) ను పరిశీలించి, వ్యాక్సిన్ నిల్వ, చలిక్రమ నిర్వహణను సమీక్షించారు. వ్యాక్సినేషన్ కవరేజ్ పెంపు, కోల్డ్ చైన్ మెయింటెనెన్స్, కమ్యూనిటీ అవుట్‌రిచ్ , సమగ్ర మైక్రోయాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు .ఇమ్యునైజేషన్ అనేది తీవ్ర ప్రాణాంతక వ్యాధుల నుండి పిల్లలకు రక్షణ కల్పించే కీలక ఆరోగ్య భద్రతనని, ప్రతి టీకా వారికి బలమైన రోగ నిరోధకత శక్తిని అందించి, క్షయ, డిఫ్తీరియా, పోలియో, హెపటైటిస్ వంటి వ్యాధుల నుండి రక్షిస్తుందన్నారు. సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విజయ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నేత్రపర్వం మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి కళ్యాణం

## -పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులు

## -తన్మయత్వంతో పులకరింపజేసిన వేదపండితుల మంత్రోచ్చరణలు

## -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వలిగొండ, ప్రభాతవార్త :





వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణ మహోత్సవంలో స్థానిక శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. కళ్యాణ మండపం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణానికి కుంభం దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వేదపండితుల వేద మంత్రోచరరణాలతో కళ్యాణ తంతును నిర్వహించారు. అనేక మంది దంపతులు, భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల విందుగా తిలకించారు. కళ్యాణ వేడుకల్లో బాలికల నృత్యాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శివసత్తుల సత్తుల శివగాలతో డోలు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ వైభోగం జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు జంపాల రాంబాబు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్యాది, మోహన్‌బాబు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి అమానుషం ఎంతటి వారినైనా వదిలిపెట్టం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ నవంబర్ 13 ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఐఏఎస్ అధికారి ప్రతీక్ జైన్ పై దాడి సంఘటనను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం నల్గొండ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఐఏఎస్ అధికారిపై దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కలెక్టర్ ను పిలిపించి దాడికి పాల్పడ్డారని ,ఇది దేశంలోనే ఘోరమైన సంఘటన అని అన్నారు. కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ వంటి అవసరం లేని ప్రాజెక్టులకు భూసేకరణ జరిగినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగినా ప్రభుత్వాన్ని బ్రతిమిలాడారే తప్ప ఏ రోజు దాడులకు పాల్పడలేదని ,అలాంటిది ఈరోజు ఒక జిల్లా కలెక్టర్ పైన దాడికి దిగడం దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, టీచర్లు అందరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఇది దురదృష్టకరమైన సంఘటన, ఈ సంఘటన వెనక ఎంత పెద్దవారు ఉన్నా సరే క్షమించేది లేదని, ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తున్నామని ,ఎంతటివారినైనా వదిలిపెట్టమని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఒక మంచి ఐఏఎస్ అధికారని, నక్సలైట్ ఏరియాలో గిరిజనులకు సేవలందించిన వ్యక్తిగా మంచి పేరు ఉందని, అలాంటి అధికారి పై ఇలా దాడి చేయడం సబబు కాదన్నారు. ఈ సంఘటనపై నివేదిక వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ధాన్యం సేకరణ పై మంత్రి మాట్లాడుతూ కొందరు స్వార్థపరులైన మిల్లర్లు కారణంగా ధాన్యం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. నామమాత్రం 10 బ్యాంక్ గ్యారెంటీతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లతో చెప్పినా, మిల్లర్లు రైతులకు సహకరించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, అలాంటి వారిపై అవసరమైతే 6ఏ1 కేసులు పెడతామన్నారు. సహకరించే మిల్లర్లను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇప్పటికే 60 నుండి 70 ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, తక్కినది వారం రోజుల్లో కొంటామని తెలిపారు. పత్తి కొనుగోలు పై రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రులు ఎవరూ ఈ విషయం పై మాట్లాడంలేదని మంత్రి తెలిపారు. సమావేశం నాయకులు వంగూరి లక్షయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం దారి మళ్లిస్తే కఠిన చర్యలు

### కొత్తగూడెంలో ఎనిమిదిన్నర క్వింటాలు బియ్యం స్వాధీనం

### దొండపాడులో 2 క్వింటాళ్ల బియ్యం, ఆటో స్వాధీనం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) నవంబర్ 13 :*

ఎవరైనా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్ళిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అంతిరెడ్డి అన్నారు.. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం తండాలో సైదా అనే వ్యక్తి ఇంటి వద్ద రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయనే సమాచారం రావడంతో సిబ్బందితో అక్కడకు చేరుకొని తనిఖీ చేయగా సుమారు ఎనిమిదిన్నర క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉన్నాయన్నారు..అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన వ్యక్తి వివరాలు తెలుసుకొనగా గుగులోతు నాగరాజు అని తెలిసిందన్నారు . అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.. అదే విధంగా దొండపాడు గ్రామంలో రేషన్ బియ్యం సేకరిస్తున్నరనే సమాచారం రావడంతో వెంటనే పోలీస్ సిబ్బందితో అక్కడకు వెళామని, పోలీసులను గమనించిన వ్యక్తి కొనుగోలు చేసిన 2 క్వింటాళ్ల బియ్యంను, ఏపి 16 టీ 8195 నెంబర్ గల ఆటోను విడిచి పారిపోయాడన్నారు.. అట్టి వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, ఆటో డ్రైవర్ వీరబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

*చింతలపాలెం (ప్రభాతవార్త) నవంబర్ 13:*

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించొద్దని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రాన్ని ఆయన్ పరిశీలించారు.. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు కూడా మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్ధని సూచించారు..కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు..ఆయన వెంట తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది, తదితరులు ఉన్నారు..అదే



విధంగా మండల కేంద్రంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను సైతం ఆయన పరిశీలించారు..నిర్లక్ష్యం వహించకుండా సమర్థవంతంగా సర్వే నిర్వహించాలని సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు.. ఏ కుటుంబాన్ని విడిచి పెట్టకుండా ఇంటి యజమానులను ప్రతిదీ అడిగి పూర్తి స్థాయిలో అప్రమత్తంగా సర్వే చేయాలన్నారు

# రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాం

*చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ 13 :*

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ కింద నష్టపోతున్న రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాం అని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.. గత కొన్ని రోజులు క్రితం ముక్త్యాల లిఫ్ట్ కెనాల్ కింద నష్టపోతున్న రైతుల్లో కొంతమంది పేర్లు తప్పుగా నమోదు కావడం జరిగిందని బాధితులు ఆర్డీవో కు, తహసీల్దార్ కు వినతి సమర్పించుకొనగా అట్టి అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించుటకు బుధవారం మండల పరిధిలోని వెల్లటూరు వద్ద గల ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి , అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం రైతులతో మాట్లాడి తప్పుగా నమోదు కాబడిన



పేర్లను సరిదిద్ది, ప్రభుత్వానికి నివేదిక పంపించి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తా అని తెలిపారు. అదే సమయంలో కొంతమంది రైతులు ఎకరానికి 30 లక్షల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.. ఆర్డీవో వెంట తహసీల్దార్ సురేందర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, రైతులు ఉన్నారు..

# సిపిఎం తృతీయ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మహా సభల కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం, ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం వల్ల బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్రంలో ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గత బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు.



సూర్యాపేటలో జరిగే సిపిఎం మహాసభలను నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తు_న పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, శీలం శ్రీను, ఎలక సోమయ్యగౌడ్, సాంబయ్య, లక్ష్మి, లింగమ్మ, పర్వతాలు, వీరయ్య, వీరస్వామి, వెంకటి, వేణు, వీరబాబు, తిరపయ్య, వెంకన్న, గోవిందు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనటం లేదని రైతు ఆందోళన

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టం చేసి పంట పండిస్తున్న రైతు ధాన్యంకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం లేదని నిరసన వ్యక్తం చేసిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఐల సైదులు తన పొలంలో పండిన ధాన్యాన్ని అమ్మడానికి పలు రైస్ మిల్లుల్లో సంప్రదించగా మద్దతు ధర కంటే రూ.500లు తక్కువకు అమ్మాలని రైస్ మిల్లర్లు కోరగా ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టమైతే అమ్ము, లేకపోతే వెళ్లిపో అని నిర్లక్షమైన సమాధానం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.500ల బోనస్ మాట దేవుడెరుగు కనీస మద్దతు ధర లేక రైతులు మిల్లర్ల చేతుల్లో దోపిడికి గు రవుతున్నారని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లు సిండికేట్‌గా మారి బస్తాకు రూ.400ల నుంచి రూ.500లు తక్కువ చెల్లిస్తూ రైతులను దోచుకుంటున్నారని అన్నా రు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే లేరని ఆవేదన వెళ్లగక్కారు. ఆందోళన చేస్తున్న రైతుసైదులుకు మద్దతుగా పలువురు రైతులు మద్దతు తెలిపి ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకేంద్రాలు లేక రైతులు ధాన్యం తక్కువ ధరకు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మిల్లర్ల దోపిడికి అడ్డుకట్ట వేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఆందోళన వల్ల రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో స్థానిక పోలీసులు వచ్చి రైతు ఐల సైదులుకు నచ్చజెప్పి ట్రాఫిక్ క్లియర్ చేసి రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతు ధాన్యం కొనుగోలు చేయించడంతో సమస్య పరిష్కారం అయింది.






## నిజాం నిరంకుశత్వానికి కలం ఎత్తిన యోధుడు కాళోజీ

*నేరేడుచర్ల నవంబర్ 13*



నిజాంనిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం ఎత్తిన యోధుడు కాళోజి నారాయణరావుఅని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా కడదాకా జీవించిన దీశాలి అని, పుట్టుక నీది చావు నీది మిగిలినదంతా దేశానిది అని ప్రకటించారని కాళోజి నారాయణరావు ఔనత్యాన్ని నేటి తరానికి అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ,తన కలం తో స్వరాష్ట్రకాంక్షను రగిలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రజా చైతన్యం తీసుకొచ్చిన మహాకవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావుఅని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకుడు పరికే భరత్, నాయకులు పాల్వాయి నాగయ్య, ఎస్ కె రజాక్, రాజు, సందీప్, సైదులు, వసంత్,నిఖిల్ చక్రవర్తి జయంత్, సాయి కృష్ణ, రాహుల్, అకిరానందన్, పాల్గొన్నారు

## 40లక్షలతోనిర్మించే కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాప

*నేరేడుచర్ల నవంబర్ 13( ప్రభాతవార్త)*



నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఇటీవల దాతల సహకారంతో నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ఆవరణలో సుమారు 40 లక్షలతో నిర్మించనున్న కళ్యాణ మండప నిర్మాణానికి బుధవారం సాంప్రదాయ సిద్ధంగా శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ నిర్మాణానికి స్థానిక రాచకొండ రామచంద్రరావు కుటుంబ సభ్యులు 18 కుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా నిర్మించారు, కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రముఖ బిల్డర్ మిర్యాల ప్రసాద్ శోభ దంపతులు 20 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వగా నేడు వేద పండితులు మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సాంప్రదాసిద్ధంగా వైభవంగా శంకుస్థాపనపూజా కార్యక్రమాలను చేశారు, తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల నవంబర్13( ప్రభాతవార్త).*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల 33 కె.వి ఫీడర్ పరిధిలో కంపచెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఈనెల 14న గురువారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఇంచార్జ్ ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు

## శ్రీవిజయ గణపతి స్వామివారి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 13 ప్రభాతవార్త*



మండలంలోని ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి దేవాలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, ఆకాశ దీపోత్స వం , కార్తీక దీపప్రార్ధనలు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అ ర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో స్వర్ణ యాజి వెంకటనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా న్నరు.,

# కన్నుల పండుగగా శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణం, బోనాల మహోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉదయం మామిడి తోరణం, దేవతామూర్తుల అలంకరణ, గణపతి పూజ, గౌడ కులస్తుల ఇండ్ల వద్ద మామిడి తోరణాలతో అలంకరణ తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య, గౌరవ సలహాదారులు తోర్పునూరి మల్లేశం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, చెవ్వగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, తోర్పునూరి బాబు, ఉప్పాగుల రమేష్‌గౌడ్, ఊడుగు మల్లేశం, ఒరగంటి మహేందర్, రాజపేట అశోక్, బొడిగె బాలక్రిష్ణ, వర్కాల పాండు, తోర్పునూరి శ్రీనివాస్, చెర్కు సత్యనారాయణ, వర్కాల రవి, బొంగు రమేష్, బొంగు జంగయ్యగౌడ్, ఊడుగు ఇస్తారి, పాలకుర్ల స్వామి, కాసుల వెంకటేశం, మారుపాకల సైదులు, మునుకుంట్ల ఎల్లయ్య, వర్కాల ఇస్తారి, మొగుదాల రమేష్, కొండ సైదులు, ఊడుగు సతీష్, వెంకటేశం, చింతకింది రాములు, మొగుదాల రాములు, మునకుంట్ల జంగయ్య, ఉప్పాగుల నాగరాజు, సందగళ్ల కిరణ్, మారుపాకల కార్తీక్ తదితరులున్నారు.






# బాలల హక్కుల రక్షణ కోసం లీగల్ సర్వీస్ అథారిటీ నిరంతర సేవలు

**చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ మహంతి వైష్ణవి**

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

బాలల హక్కుల రక్షణ కోసం, వారి చట్టాల కోసం మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ మహంతి వైష్ణవి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజం పట్ల అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ఆత్మ విశ్వాసంతో ప్రతి ఒక్కరు ఎంచుకున్న లక్ష్యాన్ని అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కార్యదర్శి రాపోలు వేణు, సహాక కార్యదర్శి జల్లా రమేష్, సభ్యులు జక్కర్తి శేఖర్, పూర్వ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకటాచలపతి, ఎండి.ఖయ్యూం పాషా, జంగయ్య, సత్యనారాయణ, స్కూల్ ప్రిన్సిపల్ సరోజనమ్మ, స్కూల్ సిబ్బంది తదితరులున్నారు.



# నేలపట్లలో దివీస్ ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని మెడికల్ ఆఫీసర్ డా॥జయంత్ అన్నారు. మండలంలోని నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి సుమారు 180 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.గిరిధర్‌బాబు, వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**గోశిక కరుణాకర్**

*చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో ఈ డిసెంబర్ 15 నుంచి మూడు రోజుల పాటు సిపిఎం జిల్లా మహాసభలను నిర్వహించుకోవడం ఎంతోషమని సిపిఎం మున్సిపల్ శాఖ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. స్థానిక కందాల రమగారెడ్డి స్మారక భవన్‌లో సిపిఎం మండల, మున్సిపల్ కమిటీల సంయుక్త సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్వర్గీయ కందాల రంగారెడ్డి, తిరందాసు గోపి, రొండ్ల అంజయ్యల ఉద్యమ స్ఫూర్తితో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర ఈ ప్రాంత ప్రజలు, ప్రజా సంఘాల నాయకులదన్నారు. పోరాటాల గడ్డ చౌటుప్పల్‌లో జిల్లా మహాసభలను నిర్వహించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 14న ఇంటింటిపై ఎర్రజెండాలను ఆవిష్కరించి ఈ నెల 15న బహిరంగ సభకు తరలి రావాలన్నారు. 16,17 తేదీల్లో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసే ప్రతినిధులకు స్వాగతం పలకాలని, అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలు, వోర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బండారు నర్సింహ, అవ్వారి రామేశ్వరీ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, తూర్పునూరి మల్లేశం, కనకయ్య, ఈదయ్య, జంగయ్య, రేష్మా, స్వామి, పర్నె ధర్మారెడ్డి, బాతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

*- మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య*

మాడుగులపల్లి, నవంబర్ 13 ప్రభాత వార్త: మాడుగులపల్లి మండలంలో బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో మాడుగులపల్లి పోలీసులు రాత్రి పెట్రోలింగ్ ముగించుకొని తిరిగి వస్తుండగా వారికి రెండు డీసీఎంలు కొద్ది సమయం తేడాలో అనుమానాస్పదంగా కనిపించగా అట్టి రెండు డీసీఎంలు టీఎస్ 05 యుజి 9912, టీఎస్ 07 యుఎన్ 2806 లను తనిఖీ చేయగా అందులో పశువులకు కల్పించాల్సిన కనీస అవసరాలైన నీరు, గడ్డి, వైద్య సదుపాయలు కల్పించకుండా ఒకే డీసీఎంలో రెండు స్టెప్పులుగా రెండు డీసీఎంలలో కూడా మొత్తం 107 పశువులను తాళ్లతో క్రూరంగా కట్టివేసినట్లు గుర్తించినారు. అట్టి రెండు డీసీఎంల యొక్క డ్రైవర్లు అయిన రామావత్ మోహన్, నేనావత్ రఘులను విచారించగా ఆడిసిఎమ్ వాహనాల యొక్క ఓనర్స్ అయిన నేనావత్ శ్రీను, వద్య శంకర్‌ల యొక్క ఆదేశాల మేరకే ఏపిలోని ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ నుండి హైదరాబాద్ లోని కబేళాలకు తరలిస్తున్నట్లు పశువులను అక్రమ రవాణా చేస్తున్నటువంటి డీసీఎం డ్రైవర్ల పైన, పశువులను అక్రమ రవాణా చేయిస్తూ వ్యాపారం చేస్తున్నటువంటి డీసీఎం యజమానులపై కేసు నమోదు చేసినట్లు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపారు.




# గర్భిణీ మహిళలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

*మాడుగులపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త :*

మండలంలోని కల్వలపాలెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో పోషణ అభియాన్ కార్యక్రమంను బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మమత – సైదులు దంపతుల కుమార్తె వేదశ్రీకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ జే.నాగమణి మాట్లాడుతూ పోషకాహారం గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని, చిరుధాన్యాలు, ఆకుకూరలు, మిల్లెట్స్, పండ్లు పప్పులు, నువ్వులు, బెల్లం పాలు, గుడ్లను నిత్యం తీసుకోవాలన్నారు.అదే విధంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, రోగాలను నిరోధించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగయ్య, స్కూల్ టీచర్ సరిత, అంగన్వాడీ టీచర్ లెంకల కల్పన,ఆయా నవ్య, పాఠశాల విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

*మాడుగులపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో బుధవారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు చేసిన విధంగా ఈ ప్రభుత్వం కూడా రైతులకు గిట్టుబాటు ధర అందించి రైతులకు నష్టం లేకుండా త్వరగా వడ్లు కొనుగోలు చేసి రైతులకు తక్షణమే బోనస్‌ను అందించాలన్నారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2850 రూపాయలను క్వింటాకు గిట్టుబాటు ధర అందించింది కానీ, ప్రస్తుత ప్రభుత్వం 2300 రూపాయలకు కూడా మిల్లర్లతో కొనిపించే ప్రయత్నం చేయలేకపోతుందని, ఈ అసమర్థత ప్రభుత్వంపై రైతన్నలకు విసుగు పుట్టేలా చేస్తున్నారని ఇప్పటికైనా రైతన్న గోస పట్టించుకోని, గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం సాయం

*మాడుగులపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఇందుగుల గ్రామానికి చెందిన కర్నాటి చంద్రయ్య మరణించగా వారి కుటుంబానికి మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మంత్రాల కవిత వెంకట్‌రెడ్డి 50 కేజీల బియ్యాన్ని సాయం చేయగా వాటిని వారి తరుపున ఇందుగుల గ్రామ శాఖ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు బాల్నే ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునుగోటి యాదగిరి, గుడిపాటి శ్రీనివాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బందారు నాగరాజు,పేరం వెంకన్న, చింతపల్లి శ్రీను, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



# సర్వే పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే,గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేశం

*భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేకు స్పష్టత, ప్రణాళిక లేదని,మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్, క్యామ మల్లేశం లు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,..రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెడుతున్న ఇంటింటా సమగ్ర సర్వే పై స్వస్థత, ప్రణాళిక లేదని ఏదో తూ, తూ మంత్రంగా సమగ్ర సర్వే నిర్వహిస్తు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేసే పనిలో చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష పార్టీగా స్వాగతిస్తామని, మూసి ప్రక్షాళన అంటూ పాదయాత్రల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, అసలు మూసి ప్రక్షాళన ఎక్కడి నుంచి చెయ్యాలో తెలుసా అని ప్రశ్నించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే మొట్టమొదటిగా బీసీ కులగ నున చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలలో అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించకుండా ఇంటింటి సర్వే పేరుతో గ్రామాలలో అమాయక ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి బుల్డోజర్ తో తొక్కిస్తా, అడ్డొస్తే ఖతం చేస్తాం, తొక్కి నారా తీస్తాం,అని అగౌరవంగా, వీధి రౌడీలా మాట్లాడడం ఏంటనిప్రశ్నించారు. ఈ విధంగా మాట్లాడితే ప్రజా క్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర శ్రమజీవి ప్రొఫెసర్ మరిగంటి యాదగీరాచార్యులు

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్*

కార్పొరేషన్ వరంగల్ నగరం అబ్బాని కుంట లోని రైతు సంఘ భవనంలో రైతాంగ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించి రైతుల కోసం పోరాడి ఆర్థిక, సామాజిక విశ్లేషకులు అయిన కామ్రేడ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగీరాచార్యులు సంతాప సభ తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ గా ఉంటూనే పీడిత రైతుల సమస్యల పై నిరంతరం పోరాడారు రైతు ఆత్మ హత్యల పై అధ్యయనం చేసి రైతుల అంతరంగాన్ని పుస్తక రూపంలో రచించి రైతులకు అందచేసి రైతులను ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని చైతన్యవంతులుగా చేసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన వారి ఇంటి అల్లుడైన రామినేని రాజేష్ కుమార్ మాట్లాడుతూ యాదగిరాచార్యులు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య సామాజిక విశ్లేషకులు సోమ రామ్మూర్తి మాట్లాడుతూ యాదగిరాచార్యులు తెలంగాణ రైతు సంఘం ముఖ్య సలహాదారులుగా పది సంవత్సరాలు సేవలు అందించారని, ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులను వెంటాడుతున్న సమస్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన పరిష్కారం చూపాలని, ఇప్పటికీ ర్నాష్ట్రలో రైతులు వారి భూములకు హక్కు పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సంతాప సభలో పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్, ఏ ఐ కే ఎఫ్ జిల్లా నాయకులు ఐతం నగేష్, రైతు సంఘం ఉపాధ్యక్షులు ఊరటి హంసాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి సుధాకర్, కోశాధికారి చీర్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.




## రిజిస్ట్రేషన్ లేకుండా ఆశ్రమాలు నడిపితే కఠిన చర్యలు

### జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహారావు

*భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలో దివ్యాంగుల సంక్షేమమనకు నిర్వహించబడుచున్న పాఠశాలలు, ఆశ్రమాలు, వివిధ సంస్థలు దివ్యాంగుల సంక్షేమ చట్టం 2016 ప్రకారముగా రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చట్టపరమైన తీసుకుంటామని బుధవారం జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఆశ్రమాలు నడుపుతున్న వారు ఈ నెల 30 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమము, కలెక్టరేట్ యాదాద్రి భువనగిరి నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా తెలిపారు.

## గుర్తుతెలియని కుళ్లిపోయిన శవం లభ్యం

*భువనగిరి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని ధర్మవరం ప్రాజెక్టులో బుధవారం గుర్తుతెలియని కుళ్ళిపోయిన శవం లభ్యం అయిన సంఘటన చోటుచేసుకుంది. భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ కే సురేష్ కుమార్ వెల్లడించిన వివరణ ప్రకారం... ధర్మవరం ప్రహరీ గోడ సమీపంలోపెరిగిన గడ్డిని గడ్డిని సిబ్బంది తొలగిస్తూ శుభ్రం చేస్తున్న క్రమంలో ఎముకలతో కూడిన కుళ్లిపోయిన శవం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ధర్మవరం సిబ్బంది అయినా డి వేణుగోపాల్ రావు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవం పై ఎరుపు రంగు కట్ డ్రాయరు ఒక చేతికి రబ్బర్ బ్యాండ్ కలిగి ఉంది. కుళ్ళి పోయిన మృతదేహం సుమారుగా 25 నుండి 30 లోపు ఉన్నట్లు, కుళ్లిపోయి ఉండడంతో నెల రోజుల క్రితమే జరిగినట్లు పోలీసులు అనుమానం



వ్యక్తవరుచస్తున్నారు భువనగిరి పరిసర ప్రాంతాలలో ఎవరైనా తప్పిపోయిన ఆచూకీ తెలి యకుండా ఉన్న వివరాలను పట్టణ పోలీసులకు తెలుపాలని కోరారు. సమాచారం ని వి ం త ్ ం 8712662471, 8712579985 సంప్రదించాలని కోరారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

*ఐనవోలు,ప్రభాతవార్త*

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ గురువారం తెలి పారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకా రం పిడిఎస్



బియ్యం తరలిస్తున్నా రని నమ్మదగిన సమాచారం మేరకు పంతిని గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా నయారా పెట్రోల్ బంక్ ముందు ఆటో అనుమానస్పదంగా ఉండి దానిలో తెల్ల యూరియా సంచులు కడిగి ఉండగా అట్టి ఆటోను ఆపగా అందులో పిడిఎస్ బియ్యం సుమారు 5 క్వింటాల వ రకు ఉండగా వాటిని స్వాధీన పరుచుకొని అటోను పోలీస్ స్టేషన్ కు తరలించి సదర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# టిజిపిఎస్ గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి

*సూర్యాపేట నవంబర్ 13 ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లాలో 50 కేంద్రాల్లో పరీక్ష . సూర్యాపేట లో 30, కోదాడ లో 20.పరీక్షకు హాజరైతున్న అభ్యర్థులు 16,543. అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అభ్యర్థులను ఉదయం 9.00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రం కు రావాలి ..జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులకు సూచించారు. బుధవారం టిజీపీఎస్సీ గ్రూప్3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్,స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డిఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేది 17.11.2024 నఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, తేది 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ 3 పరీక్షలు సజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 16,543 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 50 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు_() నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు_() పెన్సిల్ ఎరేజర్_() హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో _() ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ।దీ కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలి. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు , అదనపు ఎస్పి నాగేశ్వర రావు, జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్3 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి నవంబర్ 13 ప్రభాతవార్త ..*

టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ లు అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో టిజీపీఎస్సీ గ్రూప్3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, స్ట్రాంగ్ రూమ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. నూరు శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ ను తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , 6,043 మంది అభ్యర్థులు గ్రూప్3 పరీక్షకు హాజరు అవుతారని, పురుషులు 3240, స్త్రీ లు 2803 మంది ఈ పరీక్షకు హాజరు అవుతారన్నారు. ఇందులో 15 మంది చీఫ్ సూపరిండెంట్ లు, 46 మంది బయోమెట్రిక్ అధికారులు ,17 మంది అబ్జర్వర్లు, ముగ్గురు జయింట్ రూట్ అధికారులు ,5గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ,1 5మంది, 15 మంది డిపార్ట్మెంట్ అధికారులు, 65 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 253 మంది ఇన్విజిలేటర్స్ గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1(జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీ క్షనిర్వహించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారని, సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30గంటలకు మూసివేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 18న ఉదయం10.00 నుండి మధ్యాహ్నం 12.30 గంటల పేపర్3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారని, టిజిపిఎస్సి గ్రూప్ 3 పరీక్షలు సజవుగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. .అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు సాయంత్రం పరీక్ష కోసం 1.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు , పెన్సిల్ ఎరేజర్ హాల్ టికెట్ దానిపై అతికించిన ఫోటో ,ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడికార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలన్నారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ నీలం/నలుపుతో మాత్రమే వ్రాయాలి. సెల్ ఫోన్ , చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జట్ వస్తువులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదన్నారు . ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్ష జరిగే సమయంలో మూసివేయాలన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని, పరీక్ష ఎంట్రెన్స్ గేట్, పరీక్ష కేంద్రాలలో టేబుల్, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. సానిటైజ్ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, అంబులెన్సు కూడా అందుబాటు లో ఉంచాలన్నారు. ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. శిశు సంక్షేమ శాఖ వారు సెంటర్ లో ఒక్క అంగన్ వాడీ టీచర్ ను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఎ.సి.పి ప్రభాకర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసిపి సైదులు, జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపరిండెంట్లు ,డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరపాలి: అదనపు కలెక్టర్ వీరారెడ్డి

*బీబీనగర్ నవంబర్ 13 ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు మరింత వేగవంతంగా జరపాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండల పరిధిలో లక్ష్మీదేవిగూడెం లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ధాన్యం సేకరణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యత ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలోని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రైతుల యొక్క వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. బీబీనగర్ గ్రామంలో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని, యజమానులు ఇచ్చిన ధృవ పత్రాలను ఏ ఒక తప్పు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. నిర్ణీత సమయంలో ఇచ్చిన ఇళ్లను సర్వే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీధర్, ఏపీఎం శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి జాకీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

## వార్తా ప్రభావం

### జిల్లా చేనేత ,జౌలి శాఖ ఏడి శ్రీనివాస్

*భువనగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త .*

త్రిఫ్ట్ పథకం లో ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల నుంచి చేనేత జౌళి శాఖ అధికారుల పేరు చెప్పి ఎవరైనా వసూళ్లకు పాల్పడితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా చేనేత ,జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు .ఖిఖిత్రిఫ్ట్ పథకంలో గిఫ్ట్ కలెక్షన్ "అనే శీర్షికతో బుధవారం వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి స్పందిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 11389 మంది లబ్ధిదారులకు త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 36 నెలలకు సంబంధించిన నిధులను ప్రభుత్వం ఇటీవలవిడుదల చేయడం జరిగిందని, చేనేత కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ నిధుల కింద 33.69 కోట్లు జమ చేస్తే ప్రభుత్వం 67.38 కోట్లను జమ చేయడం జరిగిందన్నారు. ఇట్టి నిధులు జిల్లాలో 35 బ్యాంకులో లబ్ధిదారుల పేరిట ఓపెన్ చేసిన రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేయడం జరిగిందని, త్రిఫ్ట్ ఖాతాలను క్లోజ్ చేసి లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాల్లో నిధులను జమ చేయడం జరుగుతుందన్నారు .ఈ త్రిఫ్ట్ ఫండ్ నిధులను ఇతర వ్యక్తిగత బకాయి రుణాల కింద ఎట్టి పరిస్థితుల్లో జమ చేసుకోవద్దని రాష్ట్ర చేనేత, జౌళి శాఖా కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వులను బ్యాంకర్లకు జారీ చేయడం జరిగిందని జిల్లా చేనేత, జౌళి శాఖ ఏడి శ్రీనివాస్ తెలిపారు.

# కెసిఆర్ కేటీఆర్ ఊచలు లెక్కపెట్టడం త్వరలోనే.

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్.

*మోత్కూర్ నవంబర్ 13 ప్రభాతవార్త.*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి ఊడిపోవడం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా డిసెంబర్ 3న టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్కు పట్టం కట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నుకుంటే నీతిమాలిన మాటలు కేటీఆర్ మాట్లాడుతున్నాడని మందుల సామేలు తీవ్రంగా విమర్శించారు బిజెపి కాంగ్రెస్ రుణమాఫీ పైన మూసీ ప్రక్షాళన పైన నీతి మాలిన మాటలు మాట్లాడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గం లో400 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని మరి కొంతమందికి



టెక్నికల్ గా రుణమాఫీ కాని వారికి అతి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారుఢిల్లీ వెళ్లి మోదీని అమిత్ షాను తమను కాపాడమని బతిమిలాడుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేటీఆర్ కెసిఆర్ హరీష్ రావు కవితల ఆస్తులను నేడు వారి ఆస్తులను ఇవి ఎట్లా వచ్చాయో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వారు ఎంత దోచుకున్నారో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. నల్గొండ జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గం లో కేటీఆర్ ఏం చేశారో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బారాసాపనోలను నీటిపారుదల రంగాన్ని ఆగమాగం చేశారని విమర్శించారు బునాదిగాని కాల్వకు కేటాయించిన 200 కోట్లు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థాయి మరిచి విమర్శించవద్దని హెచ్చరించారు తను వచ్చిన దగ్గర నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి రూ. కోటి 58 లక్షల 94 వేల ను 385 మంది పేదలకు అందించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పుర అధ్యక్షురాలు గుర్రం కవిత సింగల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి రామచంద్ర గౌడ్, నాయకులు డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి, అవిలి మల్లు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, పుర కమిషనర్ సి శ్రీకాంత్, ఆనందమ్మ, శ్రీనివాస్ రెడ్డి, పి. నరసింహ, కే. శీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కూరు పురపాలికలు జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

## పోలీసులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఎస్ పి .

### పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్ పి

### .పోలీసింగ్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలి.

*నాగారం నవంబర్ 13 ప్రభాతవార్త*

పోలీసులు విధి నిర్వహణలో బాధ్యత యుతంగా వ్యవహరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం నాగారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా సూర్యాపేట సబ్ డివిజన్ డి ఎస్ పి నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై స్టేషన్ సిబ్బంది ఎస్పి కి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. సిబ్బంది యూనిఫాం, పరేడ్ ను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ పిర్యాదు నిర్వహణ స్టేషన్ రికార్డ్స్ హిస్టరీ షీట్స్ మండల భౌగోళిక స్థితి నేరాల నమోదు కేసుల స్థితిగతులు కోర్టు క్యాలెండర్ సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అన్నారు. ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. సాంకేతిక ను సద్వినియాగం చేసుకుని జట్టుగా పని చేయాలని కోరినారు. గంజాయి రవాణా వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని అన్నారు. బాధ్యత యుతంగా పని చేసిన వారికి రీవార్డ్స్ ప్రోత్సాహకాలు బహుమతులు ఉంటాయని తెలిపారు. విధీ నిర్వహణ తోపాటు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, నాగారం సి ఐ రఘువీర్ రెడ్డి, ఎస్ ఐ ఐలయ్య, డి సి ఆర్ బి ఎస్ ఐ యాకూబ్, సి సి సందీప్, డి సి ఆర్ బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. నవంబర్ 13 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి



సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలి.

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్13, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నే రైతులు తమ దాన్యం విక్రయించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్, లింగగిరి పి ఎస్ సి ఎస్ చైర్మన్ కట్టా గోపాలరావు కోరారు. బుధవారం మండలంలోని లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రైతులకు మద్దతు ధర తోపాటు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని తెలిపారు . జిల్లావ్యాప్తంగా 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ని రైతులకు ఇబ్బందులు లేకుండా సుమారు 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే ధాన్యం డబ్బులను రైతులకు అందజేస్తుందని తెలిపారు. రైతులు దళారీలకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని అన్నారు . మిల్లర్లు కూడా రైతులు తెచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెస్పీ ప్రకారం ధాన్యమును కొనుగోలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరమైనటువంటి



రాద్ధాంతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. రోడ్ల పైన ట్రాక్టర్లు అడ్డుపెట్టి ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వెల్లడించారు. లింగగిరి సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం గా ఉన్నాయని తెలిపారు. రైతులు దాన్యం తెచ్చిన వెంటనే కాంట వేసి మిల్లులకు తరలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు చలమల రాఘవయ్య, గడ్డం రాజు, చనగాని సైదులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

త్రిపురారం. ప్రభాతవార్త:

అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాదం తొక్కేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, కున్ రెడ్డి నాగిరెడ్డి లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొప్పు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన 8వ మండల మహాసభలలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ ం నుండి ఇప్పటివరకు బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు పేదల రైతు, రైతు కూలీల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ అజే యమైందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలను తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలన్నారు. సహజ వనరులను కొల్లగొట్టి దేశంలోని కార్పొరేట్, విదేశీ సంస్థలకు దారాలతో చేయాలనే ఎన్డీఏ ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. అనంతరం సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమరులు భాగంగా మహాలక్ష్మి పథకం తప్ప ఏ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు



చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. వచ్చేలా రెండు, మూడు, నాలుగు తేదీలలో మిర్యాలగూడలో నిర్వహించనున్న పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శులు దైద శీను, దుబ్బా రామచంద్రయ్య, కందుకూరి కోటేష్, మండల కమిటీ సభ్యులు గోగుఈ ద్దయ్య, చందనబోయిన రామచంద్రు, వెంకటయ్య, జానకమ్మ, ఎస్ కే జానీ,వీరారెడ్డి వెంకన్న, నర్సా రెడ్డి తదితరులున్నారు

## ఆర్టీసీ వరంగల్ 2 డిపో ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఆరోగ్య పరీక్షలు

### ప్రారంభించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్

నవంబర్ 13, ప్రభాతవార్త

బాలసముద్రం :ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యాలు వారి జీవిత భాగస్వాముల చేతుల్లోనే ఎక్కువగా ఉందని డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ అన్నారు. మంగళవారం ఉదయం వరంగల్ 2 డిపో ఉద్యోగుల భాగస్వాములకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం ద్వారా వారికి పరీక్షలు చేయించేందుకు హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ లో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమని జీవిత భాగస్వామి కూడా ఆరోగ్యంగా ఉంటే ఉద్యోగి కూడా ఆరోగ్యంగా ఉంటూ తన వృత్తిని నిర్వహిస్తాడని అన్నారు. కాబట్టి ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య రక్షణ బాధ్యతతో పాటు వారు సరైన ఆహార నియమాలు పాటిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండే విధంగా జీవిత భాగస్వాములు కృషి చేయాలని అన్నారు. ఈ గ్రాండ్ ఛాలెంజ్ హెల్త్ మేళా క్యాంపును డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న , డాక్టర్లు వి. మన్మోహన్, యన్. కీర్తి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశెనగ పంట సాగుపై అవగాహన సదస్సు

వేలేరు, నవంబర్ 13, ప్రభాతవార్త.

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కృష్ణోన్నతి యోజన పథకం క్రింద నూనె గింజల పంటల నమూనా గ్రామాలుగా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం ఎంపిక చేసుకొని వేరుశెనగ పంట సాగు పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కృష్ణోన్నతి యోజన పథకం భాగంగా వేరుశెనగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలను సాగు చేసి సుస్థిరత సాధించాలని కోరారు. ప్రస్తుతం భారత దేశం ఇతర దేశాల నుండి 57 శాతం వంట నూనెలను దిగుబడి చేసుకుంటుంది, కాబట్టి వేరు శెనెగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలలో సుస్థిరత సాధించి దిగుబడి పెంచాలని కోరారు.ఆ˘ర్వాత చివరగా శాస్త్రవేత్త రైతులు అడిగిన సమస్యలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారుగా వంద మంది వేరు శెనగ రైతులు మరియు యంగ్ ప్రొఫెషనల్ సాయి చంద్ పాల్గొన్నారు.



## ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని నింపుతున్న గురుకుల జోనల్ స్థాయి క్రీడలు

రాజాపేట నవంబర్ 13 ప్రభాతవార్త

రాజాపేట గురుకుల విద్యాలయంలో బుధవారం జరిగిన పదవ జోనల్ స్థాయి క్రీడల పోటీలు ఉత్తేజనిస్తూ ఉత్సాహంగా జరిగాయి. మూడవరోజు వాలీబాల్ అండర్19 ఫైనల్ మోత్కూరు జట్టు పై రాజపేట జట్టు ఘనవిజయం సాధించించగా, ఖోఖో ఫైనల్ అండర్14 ఫైనల్ లో హుజూర్ నగర్ పై మునగాల జట్టు ఘనవిజయం సాధించింది.టెని ్నకాయిట్ ఫైనల్ డబుల్ అండర్14 నకిరేకల్ జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు విజయం సాధించింది.టెన్నికాయిట్ ఫైనల్ అండర్17 అనుముల జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు విజయం సాధించింది.టెన్నికాయిట్ అండర్19 ఫైనల్ భువనగిరి జట్టుపై స్టేషన్ ఘనాపూర్ జట్టు ఘన విజయం సాధించింది.బాల్ బ్యాడ్మింటన్ అండర్17 ఫైనల్ చండూరు జట్టుపై మిర్యాలగూడ జట్టు విజయం సాధించింది.బాల్ బ్యాడ్మింటన్ అండర్ 19 ఫైనల్ స్టేషన్ ఘనాపూర్ జట్టు పై మిర్యాలగూడ జట్టు విజయం సాధించింది.అథ్లెటిక్స్ లో విజయం సాధించిన జట్లకు స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు బహుమతులు బహుకరించారు. ఈ క్రీడ పోటీలను జోనల్ ఆఫీసర్ విద్యా రాణి,డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పిడి వెంకటేశ్వర్లు,సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ బి.రాజు,జెవిపి శోభ రాణి,పి. ఈ. టి.శృతి తదితరులు పర్యవేక్షించారు.

## సిపిఐ నేత చేరాల నరసింహ కన్నుమూత

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకుడు రెండు పర్యాయాలుగా పోచంపల్లి కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ చేరాల నరసింహ బుధవారం రోజున అనారోగ్యం కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పబ్బు యాదయ్య, గోడల భూషణ్, మిరియాల కృష్ణమూర్తి, సుర్కంటి సాయి రెడ్డి, వలందాస్ సోమయ్య, ముసునూరి రాములు, మోసం శివ తదితరులు పార్థివదేహం వద్దకు చేరుకుని ఘననివాళులర్పించడం జరిగింది.

## అరుణాచలం కు హనుమకొండ నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

### జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు (మెకానికల్) ,

నవంబర్ 13, ప్రభాతవార్త బాలసముద్రం :

కార్తీకమాసంలో భక్తులు ముఖ్యంగా సోమవారాలు మరియు పౌర్ణమి రోజుల్లో శైవ క్షేత్రాలను దర్శించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తారు. దీనికి అనుగుణంగా వరంగల్ రీజియన్ లో భక్తుల సౌకర్యార్థం అరుణాచలం ప్రత్యేక బస్సు సర్వీసును 92222 అందుబాటులో ఉంచడం జరిగింది. వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జోత్స్న గారి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ శ్రీ శ్రీనిఎ ాసులు, మరియు వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ డిపో చిమ్మని సంతోష్ కుమార్, సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులందరూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదరించాలని , టిక్కెట్లు ఆన్లైన్లో లేదా సమీప బస్టాండ్ కౌంటర్ల వద్ద బుక్ చేసుకోవాలని అన్నారు. బస్సును ఆదరించి టికెట్లు బుక్ చేసుకున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

